జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

PUBLISHED: TG & AP | సంపుటి : 1 | సంచిక: 62 | బుధవారం 23 జూలై 2025 | పేజీలు : 8 | వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

## మరో మైలు రాయిదాటిన మహాలక్ష్మి పథకం..

# 200 కోట్ల మందికి ఉచిత ప్రయాణం




- ఆర్టీసీ డిపోల్లో రేపు సంబురాలు
- ఇప్పటి వరకు 200 కోట్ల మంది ఉచిత ప్రయాణం
- వాటి విలువ ?6700 కోట్లు
- ప్రతి మహిళకు ఉచిత ప్రయాణంతో నెలకు నాలుగ్గైదు వేలు ఆదా
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,జూలై 22 (సందేశం టైమ్స్): :మహాలక్ష్మి పథకం మరో మైలు రాయి దాటిందని, ఈ పథకం ద్వారా రెండు వందల కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని, దీన్ని పురస్కరించుకుని బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా 97 ఆర్టీసీ డిపోలు, 341 బస్ స్టేషన్‌ల్లో సంబురాలు నిర్వహించనున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజాపాలనలో అమలు చేసిన మొట్టమొదటి పథకం మహా లక్ష్మి పథకం అని, ఈ పథకం 9 డిసెంబర్ 2023 నుండి విజయవంతంగా అమలవుతుందన్నారు. ఆర్టీసీలో ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని, వీటి విలువ రూ. 6700 కోట్లు అని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి రీయింబర్స్‌మెంట్ కూడా ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లిస్తోందన్నారు.

## టీ బీజేపీ చీఫ్ రామ్ చందర్‌రావుకి భట్టి విక్రమార్క స్ట్రాంగ్ కౌంటర్



హైదరాబాద్:జూలై 22 (సందేశం టైమ్స్): బీజేపీ తెలంగాణ అధ్యక్షులు రామ్ చందర్‌రావుకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. రామ్ చందర్ రావు భట్టికి పంపించిన లీగల్ నోటీస్‌లపై ఆయన స్పందించారు. లీగల్ నోటీస్‌లకు తాను భయపడేవాడిని కాదని.. ఆయన ఇచ్చిన నోటీస్‌లకు సమాధానం చెబుతానని తెలిపారు. బహుజనులంటే చిన్నచూపు ఉందని ధ్వజమెత్తారు. ఇవాళ(మంగళవారం) తెలంగాణ సచివాల వారికి మేలుచేసే పనులకు అడ్డు తగలడం బీజేపీ యంలో మల్లు భట్టి విక్రమార్క మీడియాతో అధ్యక్షుడికి బాగా అలవాటని మండిపడ్డారు మల్లు భట్టి మాట్లాడారు. రామచందర్‌రావుకు దళిత విక్రమార్క.

మిగతా 2లో...

## హోంగార్డుల జీతాల జాప్యం పై హరీష్ రావు ఆగ్రహం..

### కాంగ్రెస్ పై నిప్పులు చెరిగిన మాజీ మంత్రి



జూలై 22 (సందేశం టైమ్స్): తెలంగాణలో హోంగార్డులకు జీతాలు జాప్యం కావడంపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా 16,000 మందికి పైగా హోంగార్డులు వేతనాల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి తలెత్తిందని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన ఆరోపించారు.

మిగతా 2లో...



## కెటిఆర్ గిఫ్ట్ ఎ స్మైల్ ..

### కెసిఆర్ కిట్ల పంపిణి

హైదరాబాద్ జూలై 22 (సందేశం టైమ్స్): మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందన్న ఉక్రోశంతోనే రేవంత్ ప్రభుత్వం కేసీఆర్ కిట్లను ఇవ్వడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన కేసీఆర్ కిట్లతో మాతా శిశు మరణాలు గణనీయంగా తగ్గి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరిగాయని తెలిపారు.

తన పుట్టిన రోజు సందర్భంగా కేసీఆర్ కిట్లను ఇస్తానని ప్రకటించిన కేటీఆర్ గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా హైదరాబాద్‌కు చెందిన తల్లీబిడ్డలకు తెలంగాణ భవన్‌లో కేసీఆర్ కిట్లను అందించారు. ఈ సందర్భంగా గత 20 నెలల నుంచి కేసీఆర్ కిట్లను ఇవ్వకపోవడంతో చాలా మంది తల్లులు బాధపడుతున్నారని కేటీఆర్ చెప్పారు. అందుకే తన పుట్టిన రోజు సందర్భంగా 5 వేల మంది తల్లులకు సిరిసిల్లలో కేసీఆర్ కిట్లను ఇవ్వనున్నట్లు తెలిపారు. 2014 కు ముందు నేను రాను బిడ్డో సర్కారు దవఖానాకు అని జనాలు భయపడేవారన్న కేటీఆర్.. ముఖ్యమంత్రిగా కేసీఆర్ తీసుకున్న చర్యలతో సర్కార్ దవాఖానాకే పోవాలని జనాలంతా అనుకున్నారని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలను మార్చిన కేసీఆర్ కిట్లను గత 20 నెలల నుంచి రేవంత్ సర్కార్ ఇవ్వకపోవడం దుర్మార్గం అన్నారు.

## బీసీల రిజర్వేషన్లపై

### కాంగ్రెస్, బీజేపీ కుట్ర చేస్తున్నాయి.. కవిత ఫైర్



హైదరాబాద్:జూలై 22 (సందేశం టైమ్స్): కాంగ్రెస్ , బీజేపీ రెండు జాతీయ పార్టీలు బీసీల రిజర్వేషన్లు అమలు కాకుండా కుట్ర చేస్తున్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఇవాళ(మంగళవారం) తెలుగు యూనివర్సిటీ వద్ద కవిత మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును శాసనసభ, మండలిలో ఆమోదించి రాష్ట్ర ప్రభుత్వం పంపిందని.. కానీ రిజర్వేషన్‌లకు మతం రంగు పులిమి రాష్ట్రపతి వద్దకు కేంద్ర ప్రభుత్వం పంపలేదని చెప్పుకొచ్చారు ఎమ్మెల్సీ కవిత.

## రాష్ట్రవ్యాప్తంగా 2,500 ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్లు

హైదరాబాద్,జూలై 22 (సందేశం టైమ్స్): రాష్ట్రవ్యాప్తంగా 2,500 ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పంటల ఆధారంగా గ్రామీణ, పట్టణ ప్రాంతా ల్లో యూనిట్లను విస్తరించేలా అధికారులు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చేవారికి రుణ సదుపాయం కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు. సీజీటీ ద్వారా నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. ఒక్కో ఆగ్రో యూనిటక్కు రూ.50 లక్షల వరకు ఖర్చు అవుతుందని ప్రాథమికంగా అంచనా వేశారు. వ్యవసాయ ఉత్పత్తులు సమృద్ధిగా లభించే ప్రాంతాలలో వీటిని ఏర్పాటు చేయనున్నారు. రెండేండ్లలో వీటిని నిర్మించేలా ప్లాన్ చేస్తున్నారు. ఆయా జిల్లాల్లో పంటల ఆధారంగా ఆగ్రో పరిశ్రమ స్థాపనకు ఆఫీసర్లు ప్రతిపాదనలు రెడీ చేశారు.

## బీసీ సంఘాలు బీజేపీ నిజస్వరూపం తెలుసుకోండి - మంత్రి పొన్నం



హైదరాబాద్, జూలై 22 (సందేశం టైమ్స్) : రిజర్వేషన్ విషయంలో బీసీ సంఘాలు బీజేపీ నిజస్వరూపం తెలుసుకోవాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం ఉదయం ఇక్కడ మీడియాతో మాట్లాడారు.

మిగతా 2లో...

## కొండంత చేసినా గోరంత చెప్పుకోలేకపోతున్నాం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్ , జూలై 22 (సందేశం టైమ్స్): :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నోసంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు సాగుతున్నప్పటికీ చేసిన మంచి పనులను సవివరంగా ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోతు న్నామని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్న పార్టీ పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో చెయ్యనివాటిని చేసినట్లుగా గోబెల్ ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టిందని, ప్రతిపక్షంలో కూడా అదే ఒరవడిని కొనసాగిస్తూ ప్రజల కళ్లకు గంతలు కడుతోందని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసినదాన్ని కూడా పూర్తిగా చెప్పుకోలేకపోతుందని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్ సీహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి ప్రజాసంబంధాల అధికారి జి. మల్సూర్‌తో కలిసి మంగళవారం జిల్లా సమాచార పౌరసం బంధాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

# ఇందిరానగర్ కాలనీ బోనాల ఉత్సావాల్లో పాల్గొన్న కౌన్సిలర్ సత్యనారాయణ (చిట్టిబాబు)




సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 22జులై: జోగిపేట :ఈరోజు మంగళ వారం జోగిపేట ఇందిరానగర్లో ఆశాడా మాసం బోనాల కార్యాక్రమానికి పెద్దలు చౌదరి పేట ప్రభాకర్ అన్న గారు అలాగే మాజీ కౌన్సిలర్ పిట్ల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ పట్లోళ్ల ప్రవీణ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రంగ సురేష్, మాజీ వార్డ్ సభ్యులు డాకూరి శ్రీనివాస్ అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు కోషికే రాజశేఖర్ ఆహ్వానించడం జరిగింది బోనాల కార్యక్రమానికి నాతో పాటుగా ముఖ్య అతిథి గా విచ్చేసిన మాజీ కౌన్సిలర్ కోఆప్షన్ సభ్యులు అల్లే శ్రీకాంత్, సంగారెడ్డి జిల్లా సిక్ సికలిగార్ సంఘము అధ్యక్షులు దారియావ్ సింగ్, చండూరి నాగరాజు, విజయ్, డాకూరి రఘునాథ్ కిరణ్, డాకూరి మాణిక్యం, ఢాకూరి నాగరాజు, యాదగిరి, పిట్ల జగదీష్, సాయి, సాజిత్, మహేష్, నీకిల్, పాల్గొన్నారు

# హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 22జులై: సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని నాగారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం చందానగర్ వాస్తవ్యులు హెూప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కొండ విజయ్ కుమార్, 35 మంది విద్యార్థిని విద్యార్థులకు బ్యాగ్స్ పరీక్ష పాడ్స్ పెన్నులు పెన్సిల్లు మరి ఇతర స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సామాజిక కార్యక్రమాలు చేయడం చేయడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు స్టడీ మెటీరియల్ తో పాటు ఆర్థికంగా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. తమ వంతు సహకారంగా పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. విద్యార్థి విద్యార్థులు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడంతో ఉపాధ్యాయ బృందం హెూప్ ఫౌండేషన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రథమ ఉపాధ్యాయులు సబితా దేవి, ఉపాధ్యాయులు ధర్మారావు, సిఆర్పి స్వామి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరు బోనాల ఉత్సవాలలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్...



సందేశం టైమ్స్ ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై (21): తెలంగాణ రాష్ట్ర పట్టు పండుగ అయిన బోనాల సందర్భంగా, పటాన్‌చెరు పట్టణంలోని వివిధ దేవాలయాలు మరియు కాలనీల్లో నిర్వహించిన బోనం సమర్పణ, ఘట్టాల ఉత్సవాల్లో బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు ఆలయాలలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులతో కలిసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ పండుగ భక్తుల నమ్మకాన్ని ప్రతిబింబించే పర్వదినమని పేర్కొన్న ఆయన, ఇలాంటి వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరి ఇంటిలో శాంతి, సంపద, సుఖసంతోషాలు నిండిపోవాలని, అమ్మవారి కృపతో ప్రజలంతా ఆరోగ్యంగా, విజయవంతంగా జీవించాలని ఆకాంక్షించారు. అలాగే, %+వీ=% యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి కార్యక్రమం మరియు సాయి ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తొట్టెల ఊరేగింపు కార్యక్రమాల్లో కూడా ప్రిథ్వీరాజ్ గారు పాల్గొన్నారు. ఊరేగింపు సందర్భంగా పెద్ద సంఖ్యలో యువత, మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొని అమ్మవారికి తమ భక్తిని అర్పించారు. పట్టణంలోని సమైక్యతను, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే ఈ తరహా కార్యక్రమాలను యువత ప్రోత్సహించడం అభినందనీయమని ప్రిథ్వీరాజ్ గారు ప్రశంసించారు.

# టీ బీజేపీ చీఫ్ రామ్ చందర్‌రావుకి భట్టి విక్రమార్క స్ట్రాంగ్ కౌంటర్

హెచ్‌సీయూ ఘటనలో ఆయన పాత్ర కూడా ఉందని అందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. బీసీ రిజర్వేషన్లు మీరే చెప్పారు మీరే చేయాలని అనడం ఏంటని ప్రశ్నించారు. బీజేపీలో తీర్మానం చేయాలని తాము అడగటం లేదని.. కేంద్రప్రభుత్వం చేయాలని మాత్రమే తాము కోరుతున్నామని.. ఆయనకు ఈ విషయం సరిగా అర్థం కానట్లు ఉందని చెప్పుకొచ్చారు. తెలంగాణ కులగణన, రిజర్వేషన్లు దేశానికి దశ దిశ చూపుతాయని ఉద్ఘాటించారు. బీసీ సర్వే మొదలు పెట్టినప్పుడు కొంతమంది అవసరం లేదన్నారని.. ఇప్పుడు దేశవ్యాప్తంగా కులగణన సర్వే నిదర్శనంగా నిలిచిందని నొక్కిచెప్పారు మల్లు భట్టి విక్రమార్క.

# హెూంగార్డుల జీతాల జాప్యం పై హరీష్ రావు ఆగ్రహం..

తక్షణ జీతాల విడుదలకు డిమాండ్

హెూంగార్డులకు పెండింగ్‌లో ఉన్న జీతాలను తక్షణమే విడుదల చేయాలని హరీష్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే, ప్రతి నెలా జీతాలు సమయానికి అందేలా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కోరారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రతి నెలా జీతాలు ఆలస్యమవుతున్నాయని, హెూంగార్డులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు లేకపోవడం వల్ల ఇంటి అద్దె, పిల్లల చదువు ఖర్చులు, బ్యాంకు రుణాలు అన్నీ తీర్చలేక పోతున్నారని, ఆర్థిక ఇబ్బందులు పెరుగుతున్నాయని ఆయన అన్నారు. ఈఎంఐలు చెల్లించకపోవడంతో బ్యాంకుల నుంచి వేధింపులు ఎదుర్కొంటున్నానని వివరించారు.

హెూం శాఖ నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యవేక్షణలో ఉన్నా ఆయన ఈ సమస్యపై ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని హరీష్ రావు నిలదీశారు. "మాటల్లో కోటలు దాటే సీఎం.. చేతల్లో మాత్రం పని కనిపించటం లేదు," అంటూ ఎద్దేవా చేశారు.

హెూంగార్డుల జీతాలు ఇవ్వకుండా, పథకాలకూ కోతలు పెట్టి ప్రభుత్వం ప్రజావ్యతిరేకంగా పనిచేస్తోందని హరీష్ రావు ధ్వజమెత్తారు. ప్రభుత్వ విధానాల వల్ల వేతన జీవులు ఇబ్బందులు పడుతుంటే సీఎం మాత్రం నిశ్శబ్దంగా ఉంటున్నారని విమర్శించారు.

# బీసీ సంఘాలు బీజేపీ నిజస్వరూపం తెలుసుకోండి - మంత్రి పొన్నం

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ 9వ షెడ్యూల్‌లో చేర్చడం అసాధ్యం అంటున్నారని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యమే.. గతంలో పక్క రాష్ట్రం తమిళనాడులో జరిగిందని ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు. తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు రాజీనామా చేస్తే ఎందుకు రిజర్వేషన్లు అమలు కావో చూస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోని ప్రస్తుత ముఖ్యమంత్రి రెడ్డి, డిప్యూటీ సీఎం ఎస్సీ, పీసీసీ అధ్యక్షుడు బీసీలకు చెందిన వారు ఉన్నారని చెప్పారు.

# కేంద్ర నిర్లక్ష్యమే పహల్గామ్‌లో ఉగ్రదాడికి కారణం – సీపీఐ నారాయణ



హైదరాబాద్,జూలై 22 సందేశం టైమ్స్:: జమ్ము కశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రదాడికి కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యమే కారణమని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. మంగళవారం పహల్గామ్ లో సయ్యద్ అజీజ్ పాషా తో కలసి నారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ ఇక్కడ ప్రతి రెండు వందల గజాలకు ఒక ఆర్మీ క్యాంపు ఉందని చెప్పారు. ఇలాంటి చోట ఉగ్రవాదులు విచ్చల విడిగా కాల్పులకు తెగ బడ్డారు అంటే కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యమని అన్నారు.

ఆపరేషన్ సిందూర్‌పై ఎన్నో అనుమానాలు

ఆపరేషన్ సిందూర్ పై ఎన్నో అనుమానాలు ఉన్నాయని నారాయణ అన్నారు. ఈ అనుమానాలు నివృత్తి కావాల్సి ఉందన్నారు. ఈ మేరకు పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ పై పార్లమెంట్‌లో చర్చ జరగాలని డిమాండ్ చేశారు. ఏమి జరిగిందనేది తెలియాలని వెల్లడించారు. ఘటన జరిగిన తర్వాత పార్లమెంట్‌లో చర్చ జరగకుండానే.. ఎంపీల బృందాన్ని ప్రపంచం అంత పంపించారని అన్నారు. ఇదేమన్న విహారయాత్ర అని ప్రశ్నించారు. తాము ఏడు యుద్ధ విమానాలను కూల్చివేశామని పాకిస్తాన్ చెప్పుకుంటుందని, సర్జికల్ స్ట్రైక్ వాళ్లు చేయలేదని చెబుతోందని తెలిపారు. మన వైపు నుంచి మాత్రం విజయం సాధించామని చెబుతున్నారని పేర్కొన్నారు.

# సంపాదకీయం

## సృష్టి.. స్థితి.. లయంలో గాజా

యుద్ధ బీభత్సాన్ని వ్యక్తం చేయలేని భాష ప్రపంచంలోనే ఉండదు. యుద్ధం ఏ స్థాయిదైనా కావచ్చు. అది ఆదిమ తెగల మధ్యదీ కావచ్చు, సమ ఉజ్జీల మధ్యదీ కావచ్చు. భాషలో ఒకపట్టాన వర్ణించలేని యుద్ధాలు చాలా అరుదు. మానవ సమూహాలన్నీ ఏదో ఒక దశలో యుద్ధంతో సహజీవనం చేశాయి. అందుకే వీర కావ్యాలూ గాథలూ లేని మానవ సమూహమే లేదు. కానీ నిరంతర బీభత్సమై, కిరాతకమై, నరమేధమై, సర్వస్వ హననమైన యుద్ధాలు మనుషుల విషాద వ్యక్తీకరణ సామర్థ్యానికే సవాలుగా నిలుస్తాయి. ఆ యుద్ధాలకు దూరంగా నివసించే మనుషులకు అదింకా కష్టంగా మారుతుంది. 2023 అక్టోబరు 7 నుంచి గాజాలో జరుగుతున్న జీవన విధ్వంసంపై ఇంకా గొంతుకలు పూర్తిగా పెగల్లేని పరిస్థితే ఉంది. మాటలకు తడుముకోవటమే ఉంది. వాక్యాల కోసం వ్యాకులత చెందటమే ఉంది. భావాల కోసం భాషలను గాలించటమే ఉంది. దృశ్యాలను ప్రదర్శించలేని అశక్తతే ఉంది. మన అనుభవం పూర్తిగా ఆకళింపు చేసుకోలేని, ఊహించుకోలేని విచ్ఛిన్న, విషాదకర, వివర్ణ పరిస్థితి గాజాలో నెలకొంది. నమ్మశక్యం కాకపోయినా ఇది నిజం! కిందామీదా పడుతూ నిటారు కఠిన కొండ శిలలను ఎక్కి చుట్టూ పరచుకున్న ప్రపంచాన్ని ఎంతమేరకు చూడగలమో అందులో వెయ్యోవంతు స్థాయిలోనే ఇప్పుడు గాజా బీభత్సాన్ని చూడగలం. అది అసంపూర్ణం. అసమగ్రం. అయినా ఆ పరిమిత దృశ్యమే అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. జరుగుతోన్న దారుణాలకూ కిరాతకాలకూ చరిత్ర మూలాల్లోకి వెళ్లేలా చేస్తోంది.సరిహద్దు గోడలనూ, ఇనుపముళ్ల కంచెలనూ పగలగొట్టి హమాస్ తీవ్రవాద ప్రేరేపితులు (2023 అక్టోబరు 7) ఇజ్రాయెల్ భూభాగంలోకి చొరబడి 1200 మందికి పైగా చంపేశారు. ఎంతో మందిని బందీలుగా పట్టుకెళ్లారు. ఆ దారుణాన్ని అందరూ ఖండించారు. ప్రజాస్వామ్య స్ఫూర్తినీ, సాంస్కృతిక భిన్నత్వాన్నీ మనసావాచాకర్మణా కోరుకునే వారిని నిలువెల్లా కలచివేసిన సంఘటన అది. అయినా హమాస్ లాంటి సంస్థలను ఎదుర్కొనటానికి యుద్ధాన్నే పరిష్కారంగా వారు భావించటం లేదు. ఏదో ఒక మిషతో గాజాపై యుద్ధాలు ప్రకటించటం, దాడులు చేయటం ఇజ్రాయెల్‌కు కొత్తకాదు. 2014 నాటికే గాజాపై 12 సార్లు ఇజ్రాయెల్ యుద్ధానికి పాల్పడిన విషయాన్ని ప్రముఖ ఫ్రెంచ్ చరిత్రకారుడు జీన్ పియర్ ఫిలియు పదేళ్ల కిందటే చెప్పారు. ఆ యుద్ధాల్లో ఇజ్రాయెల్ వేలాది మందిని చంపేసింది. అనేక భౌతిక సౌకర్యాలను విధ్వంసం చేసింది.మధ్య ఆసియాలోనే కాదు, ప్రపంచంలోని ఏ దేశమూ ఇజ్రాయెలంత శత్రుదుర్భేద్యంగా ఉండదు. ఏదో చేస్తారన్న అనుమానంతో, అంచనాతో, ముందుగానే పడగొట్టాలనే ఆలోచనతో చుట్టుపక్కల దేశాలపై దాడులు చేయటంలో ఇజ్రాయెల్‌కు సాటి వచ్చే దేశమేదీ లేదు. అత్యాధునిక ఆయుధాలతో, డ్రోన్లతో, సైబర్ సెక్యూరిటీతో, క్షిపణి రక్షణ వ్యవస్థలతో, పటిష్ఠ గూఢచర్యంతో, అణ్వస్త్రాలతో ఇజ్రాయెల్ నెలకొల్పుకున్న ఆధిపత్యాన్ని సవాల్ చేయగలిగిన పరిస్థితి ఇరుగుపొరుగున కనపడదు. అయినా హమాస్ దాడితో తన అస్తిత్వానికే ముప్పు ఏర్పడిందనే కారణంతో గాజాపై 20 నెలలుగా కనీవినీ ఎరగని రీతిలో దాడులు చేస్తోంది. ఒక చిన్న ప్రదేశంపై చరిత్ర చూడని దాడులకు పాల్పడుతూ ఇప్పటికే 60 వేలకు పైగా మరణాలకు కారణమైంది. ఆహార పదార్థాలను అందనీయటం లేదు. మందులను చేరనీయటం లేదు. వితరణ హస్తాలనూ విరిచేస్తోంది. వేలభవనాలను శిథిలాలుగా మార్చుతోంది. మంచినీరునూ పారనీయటం లేదు. కరెంటుకు అంతరాయాలు సృష్టిస్తోంది. పాఠశాల భవనాలను కుప్పకూల్చుతోంది. ఆసుపత్రులపైనా బాంబుల వర్షం కురిపిస్తోంది. సొరంగాలు పేలుస్తోంది. ప్రాణం నిలుపుకోటానికి అవసరమైన ప్రతిదాన్నీ పనికి రాకుండా చేస్తోంది. గాజా (గాజా స్ట్రిప్) అనేది 140 చదరపు మైళ్ల ప్రాంతం. దాని సృష్టే కృతకమైంది. 1948 నాటి యుద్ధ సమయాన అసంబద్ధ సరిహద్దులతో దాన్ని ఏర్పరచారు. ప్రాచీన నాగరికత చరిత్రలో ఘనమైన పాత్రను పోషించిన ఒక నగరాన్నీ దాని చుట్టుపక్కల ప్రాంతాన్నీ.. విశాల పూర్వ పాలస్తీనాతో సంబంధాలను తెంచి సామాజిక జీవనాడులను ఛిన్నాభిన్నం చేసిన దృశ్యమే 77 ఏళ్లుగా అక్కడ ఉంది. 28 మైళ్ల పొడవు, ఉత్తరాన 4.3 మైళ్ల వెడల్పు, దక్షిణాన 7.8 మైళ్ల వెడల్పు, మళ్లీ మధ్యలో 3.4 మైళ్లకు కుదింపు.. పశ్చిమాన మధ్యధరా సముద్రం.. ఇలా భౌగోళికంగా అసహజ సరిహద్దులను నిర్దేశించిన గాజాకు.. 1948 నుంచి విషాదాలు, వైపరీత్యాలు వెన్నాడుతూనే ఉన్నాయి. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన పరిమితులను అతిక్రమించి పాలస్తీనాకు కేటాయించిన (44శాతం) భూభాగంలో అధికభాగాన్ని 1948లో బలవంతంగా స్వాధీనం చేసుకోవటంతోనే ఇజ్రాయెల్ ఆక్రమణల చరిత్ర మొదలైంది. మరోవైపు గాజా ప్రాంతాన్ని ఈజిప్టు, వెస్ట్‌బ్యాంకు ప్రాంతాన్ని జోర్డాన్ ఆక్రమించటంతో పాలస్తీనా ప్రజలకు తమదంటూ స్వేచ్ఛగా మసలే భూభాగమే లేకుండా పోయింది. ఇజ్రాయెల్ స్వాధీనం చేసుకున్న ప్రాంతాల్లో పాలస్తీనా ప్రజల్లో భయోత్పాతాన్ని కలిగించటానికి వందలాది గ్రామాలను నేలమట్టం చేశారు. ప్రజలను తరిమేసిన తర్వాత గ్రామాల అవశేషాలను లేకుండా చేశారు. చచ్చీచెడి ఎవరైనా పాలస్తీనా వ్యక్తి మమకారంతో స్వప్రాంతానికి వచ్చినా తన గ్రామం ఎక్కడుందో కనిపెట్టలేని దుస్థితికి తీసుకువచ్చారు.ఇజ్రాయెల్ ఘాతుకాలకు భీతావహులై పారిపోయిన ప్రజలు గాజాకు చేరుకున్నారు. 1948కి ముందు గాజాలో 80 వేల మంది ప్రజలు మాత్రమే ఉండేవారు. ఇజ్రాయెల్ తరిమివేయటంతో ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకుని 2,50,000 మంది గాజాకు తరలి వచ్చారు. అప్పటి నుంచీ గాజా శరణార్థుల మెజారిటీ ప్రాంతమైపోయింది

# సైట్ క్లియరెన్స్ కోసం ఏపీ దరఖాస్తు

## కుప్పం గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయంపై రాజ్యసభలో కేంద్రం



న్యూఢిల్లీ, జూలై 22 (సందేశం టైమ్స్):చిత్తూరు జిల్లా కుప్పంలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం కోసం సైట్ క్లియరెన్స్ అనుమతుల కోసం రాష్ట్రప్రభుత్వం గత జూన్‌లో దరఖాస్తు చేసిందని కేంద్ర పౌర విమాన సహాయ మంత్రి మురళీధర్ మోహోల్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం వారానికి 1194 విమానాలు రాకపోకలు సాగిస్తున్నాయని పేర్కొన్నారు. సోమవారం, రాజ్యసభలో టీడీపీ ఎంపీ బీద మస్తాన్‌రావు అడిగిన ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానమిస్తూ.. 2008లో కేంద్రం తీసుకొచ్చిన విధానాన్ని అనుసరించి 2016లో ఓర్వకల్లు(కర్నూలు), దగదర్తి (నెల్లూరు), భోగాపురం(విజయనగరం) విమానాశ్రయాలకు 'ఇన్-ప్రిన్సిపల్' ఆమోదం ఇచ్చిందని తెలిపారు. దగదర్తికి సంబంధించి, 2018లో ఏపీ ఎయిర్‌పోర్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, నెల్లూరు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య ఒప్పందం జరిగిందని, అయితే ఆ ఒప్పందాన్ని గత ఏపీ ప్రభుత్వం రద్దు చేసిందని కేంద్రమంత్రి మురళీధర్ తెలిపారు.

# ఏపీ, తెలంగాణలో తలసరి ఆదాయాల పెరుగుదల

న్యూఢిల్లీ,జూలై 22 (సందేశం టైమ్స్):ఆంధ్రప్రదేశ్‌లో నికర దేశీయోత్పత్తి ఆదాయం గత పదేళ్లలో 78.9 శాతం, తెలంగాణలో 85.3 శాతం పెరిగిందని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. లోక్ సభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ 2013-14లో ఏపీలో నికర దేశీయోత్పత్తి రూ.79174 కాగా 2024-25లో అది రూ. 1,41,609కు చేరుకుందని ఆయన తెలిపారు. కాగా, 2023-24లో ఏపీలో నికర దేశీయోత్పత్తి రూ.1,31,083 కాగా అది ఏడాదిలోనే రూ. పదివేలకు పైగా పెరిగి 1,41,609కి చేరుకోవడం గమనార్హం. ఇక తెలంగాణలో 2023-24లో నికర దేశీయోత్పత్తి రూ. 1,77,000 కాగా, అది 2024-25లో రూ.పదివేలకు పైగా పెరిగి రూ. 1,87,912కు చేరుకుంది. గత పదేళ్లలో తెలంగాణలో నికర దేశీయోత్పత్తి 85.3 శాతం పెరిగిందని చెప్పారు.




# టీచర్ల జీతాల చెల్లింపుల్లో జాప్యాన్ని నివారించాలి



అమరావతిజూలై 22 (సందేశం టైమ్స్): ఇటీవల బదిలీ అయిన, పదోన్నతులు పొందిన టీచర్లకు జీతాల చెల్లింపులో ఏర్పడిన జాప్యాన్ని నివారించాలని యూటీఎఫ్ అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. కొత్త పొజిషన్ ఐడీలు రాకపోవడంతో వారికి జీతాలు నిలిచిపోయాయని, ఆర్థిక శాఖ నుంచి జీవో విడుదల చేసి జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, బదిలీలు, పదోన్నతుల వల్ల జీతాలు ఆగిపోయిన టీచర్లకు వెంటనే జీతాలు వచ్చేలా జీవో జారీచేయాలని ఏపీటీఎఫ్-1938 అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.హృదయరాజు, ఎస్.చిరంజీవి డిమాండ్ చేశారు. కేబినెట్ ఆమోదం వరకు వేచి చూడకుండా తొలుత జీవో జారీచేసి, ఆ తర్వాత కేబినెట్‌లో రాటిఫై చేయాలని కోరారు.

# కొత్త లా కాలేజీల ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్



అమరావతి,జూలై 22 (సందేశం టైమ్స్):రాష్ట్రంలో కొత్త న్యాయ కళాశాలల ఏర్పాటుకు ఉన్నత విద్యామండలి నోటిఫికేషన్ జారీచేసింది. ఆసక్తి కలిగిన సొసైటీల నుంచి దరఖాస్తులు ఆహ్వానించింది. ఆగస్టు 8 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని, సెప్టెంబరులో తనిఖీలు నిర్వహించి, అదే నెల 29న అనుమతుల ఉత్తర్వులు జారీచేస్తారని వివరించింది. కాలేజీల ఏర్పాటుకు విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు నగరాల్లో వెయ్యి మంది వరకు విద్యార్థులకు అయితే ఒక ఎకరం, వెయ్యి దాటితే రెండు ఎకరాలు ఉండాలని తెలిపింది. ఇతర ప్రాంతాల్లో అయితే వెయ్యి మంది లోపు విద్యార్థులకు రెండు ఎకరాలు, వెయ్యి మంది దాటితే నాలుగు ఎకరాలు ఉండాలని పేర్కొంది. తరగతి గదులు, మూట్ కోర్ట్ హాల్, టీచర్స్ రూమ్, లైబ్రరీ ఇలా 13 కేటగిరీల్లో ఎంత స్థలం ఉండాలనేది వివరించింది.

# మరో 6 ఉమ్మడి జిల్లాల్లో సీనరేజీ కాంట్రాక్టు

## టెండర్ల ద్వారా ఏజెన్సీల ఎంపిక.. గనుల శాఖకు సర్కారు అనుమతి

అమరావతి, జూలై 22 (సందేశం టైమ్స్):రాష్ట్రంలో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పూర్తిస్థాయిలో గనుల సీనరేజీ వసూళ్ల కాంట్రాక్టును ప్రైవేటుకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు గనులశాఖకు పరిపాలనా అనుమతి ఇచ్చింది. నిజానికి గత వైసీపీ ప్రభుత్వంలో 2021లోనే ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే.. ఏడు ఉమ్మడి జిల్లాలు శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి, గుంటూరు, చిత్తూరు, కడప, అనంతపురంలోనే సీనరేజీ కాంట్రాక్ట్‌ను అమలు చేశారు. మిగిలిన ఆరు జిల్లాలైన విశాఖపట్నం, పశ్చిమగోదావరి, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు, కర్నూలులో గనుల శాఖనే సీనరేజీ వసూళ్లు చేసింది. తాజాగా.. ఈ ఆరు జిల్లాల్లో సీనరేజీ వసూళ్లను గనులశాఖ నుంచి తప్పించి ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించాలన్న ప్రతిపాదనకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. టెండర్ల



ద్వారా ప్రైవేటు ఏజెన్సీలను ఎంపిక చేయాలని గనులశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ కుమార్ ఉత్తర్వులు (జీవో 127) జారీచేశారు. కూటమి ప్రభుత్వం జారీచేసిన జీవో 56, 75ల ఆధారంగా టెండర్ విధివిధానాలు, బేస్‌ప్రైస్ ఉండాలని స్పష్టం చేశారు. ఈ మేరకు టెండర్ నిబంధనలు రూపొందించాలని గనులశాఖ డైరెక్టర్‌ను ఆదేశించారు.

# సబ్సిడీ ఎరువులతో లింక్ ఉత్పత్తులు అంటగట్టడం నేరం



గుంటూరు సిటీ,జూలై 22 (సందేశం టైమ్స్): ఎరువుల కొనుగోలు సమయంలో లింక్ ఉత్పత్తులు కొనలేక ఇబ్బందిపడుతున్నరైతాంగానికి కేంద్ర రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ శుభవార్త చెప్పింది. ఇక మీదట రైతులు సబ్సిడీ మీద లభ్యమయ్యే యూరియా, డీఏపీ వం టి ఎరువులతో పాటు లింక్ ఉత్పత్తులుగా భావించే నానో, బయో స్టి మ్యూలెంట్స్ కొనాల్సిన అవసరం లే దని స్పష్టం చేసింది. ఆమేరకు కేంద్ర రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి అనీతా సీ మేష్రామ్ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. ఎరువులను 1955 నిత్యావసర వస్తువుల చట్టం కింద చేర్చి నందువల్ల లింక్ ఉత్ప త్తులు అంటగట్టటం నేరం కిందకు వస్తుందని అదనపు కార్యదర్శి అనీ తా సీ మేష్రామ్ స్పష్టం చేశారు. అటువంటి ఫిర్యాదులు వేస్త సదరు కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖను ఆదేశించా రు. కొద్ది రోజులుగా లింక్ ఉత్పత్తుల కొనుగోలు వ్యవహారంలో కంపెనీల కు, డీలర్లకు వివాదం నడుస్తోంది.

# 30న నింగిలోకి నిసార్

## *జీఎస్ఎల్వీ-ఎఫ్16 రాకెట్ ప్రయోగానికి ఇస్రో ఏర్పాట్లు*

%సూళ్లూరుపేటజూలై 22 (సందేశం టైమ్స్):భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో భూపరిశీలన ఉపగ్రహ ప్రయోగానికి సిద్ధమవుతోంది. నాసా భాగస్వామ్యంతో రూపొందించిన నాసా–ఇస్రో సింథటిక్ ఎపర్చర్ రాడార్ మిషన్ (నిసార్) ఉపగ్రహ ప్రయోగానికి చకచకా ఏర్పాట్లు చేస్తోంది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని అంతరిక్ష ప్రయోగ కేంద్రం షార్ నుంచి ఈనెల 30న జీఎసఎల్వీ–ఎఫ్16 రాకెట్ ద్వారా 2,392 కిలోల బరువున్న 'నిసార్'ను ప్రయోగించనుంది. షార్‌లోని వెహికల్ అసెంబ్లింగ్ బిల్డింగ్ (వ్యాబ్)లో రాకెట్ మూడు దశల అనుసంధాన పనులతో పాటు ఉపగ్రహాన్ని అమర్చే ప్రక్రియను కూడా శాస్త్రవేత్తలు పూర్తిచేసి ప్రయోగానికి సిద్ధం చేస్తున్నారు. ఈ నెల 30వ తేదీ సాయంత్రం 4:40 గంటలకు షార్‌లోని రెండో ప్రయోగ వేదిక నుంచి జీఎస్ఎల్వీ–



ఎఫ్16 రాకెట్ నింగిలోకి ఎగరనుంది. భూ పర్యావరణ వ్యవస్థలతో పాటు వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాలను అధ్యయనం చేసేందుకు నిసార్‌ను కక్ష్యలోకి పంపుతున్నారు. ఉపగ్రహం అంతరిక్షంలోకి వెళ్లిన అనంతరం అన్ని వాతావరణ పరిస్థితుల్లోనూ భూగోళాన్ని స్కాన్‌చేసి డేటాను అందించనుంది.

# ఘోర ప్రమాదం.. లారీ, ఆటో ఢీకొని బాబోయ్..




పల్నాడుజూలై 22 (సందేశం టైమ్స్): జిల్లాలో ఘోర రోడ్డుప్రమాదం చోటు చేసుకుంది. శావల్యాపురం మండలం కనుమర్లపూడి వద్ద లారీ, ఆటో ఢీకొని నలుగురు మృతిచెందారు. మరో నలుగురికి తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు సిబ్బందితో సహా హుటాహుటిన అక్కడికి చేరుకున్న సీఐ ప్రభాకర్ సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం వినుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాగా, మృతులంతా కారుమంచి వాసులుగా గుర్తించారు పోలీసులు ఈ ప్రమాదంలో బత్తుల బ్రహ్మయ్య, నాగమూర్తమ్మ, రమణ, ముత్యాలమ్మ మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం బాధిత కుటుంబసభ్యులు, బంధువులకు సమాచారం అందించారు. ప్రమాదం గురించిన తెలుసుకున్న ఎమ్మెల్యే జి.వి.ఆంజనేయులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. బాధితులను కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# మామిడి రైతుల సబ్సిడీ సొమ్ము రూ.150 కోట్లు త్వరలో జమ

చిత్తూరు కలెక్టరేట్,జూలై 22 (సందేశం టైమ్స్):జిల్లాలో ఇప్పటివరకు సేకరించిన తోతాపురి మామిడికి ప్రభుత్వం కిలోకు రూ. 4చొప్పున అందించనున్న సబ్సిడీ సొమ్ము రూ. 150 కోట్లు త్వరలోనేరైతుల ఖాతాలకు జమచేయడం జరుగుతుందని కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. సాయంత్రం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాలులో మామిడి పంటను వివిధ ఫ్యాక్టరీలకు తరలించిన రైతుల జాబితా సమగ్రనివేదికపై అధికారులతో సమీక్షించారు. సబ్సిడీ సొమ్ము దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత మండల అధికారులపై ఉందన్నారు. జూన్ నెలవరకు సేకరించిన మామిడికి సబ్సిడీ జూలైలో, జూలైలో సేకరించిన మామిడికి సబ్సిడీ ఆగస్టులో రైతుల ఖాతాల్లోకి జమచేస్తామన్నారు. 2.25 లక్షల మెట్రిక్ టన్నులతో కూడిన 22,435 మంది రైతుల వివరాలను మండలస్థాయి బృందాలకు అందిస్తామన్నారు. ఆ వివరాలను మండల వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులు గ్రామస్థాయి అధికారులతో వెళ్లి క్షేత్రస్థాయిలో రైతుల వద్ద వాటిని సరిచూసుకోవాలన్నారు. అక్కడే రైతులకు సంబంధించిన బ్యాంకు ఖాతాలు, ఐఎఫ్ఎసీ కోడ్, ఈ–క్రాప్ పంటలను పరిశీలించాలని చెప్పారు. ఇతర రాష్ట్రాలకు తరలించిన మామిడి రైతులకు కూడా ప్రభుత్వం మద్దతు ధర అందిస్తుందని ప్రకటించారు.

# ఏయూలో క్వాంటం కంప్యూటింగ్ కోర్సు

విశాఖపట్నం,జూలై 22 (సందేశం టైమ్స్):ఆంధ్ర విశ్వవిద్యాలయంలో బీటెక్ క్వాంటం కంప్యూటింగ్ కోర్సు నిర్వహణకు సెనేట్ ఆమోదం తెలిపింది. ఉదయం జరిగిన సెనేట్ సమావేశంలో నూతన కోర్సు ప్రారంభానికి సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ కోర్సులో ప్రవేశాలను ఈఏపీసెట్ ద్వారా కల్పించనున్నారు. తొలిబ్యాచ్‌లో 30 మందికి అడ్మిషన్స్ ఇస్తారు. రాష్ట్ర ప్రభుత్వం అమరావతిలో క్వాంటం వ్యాలీని ఏర్పాటుచేయాలని భావిస్తున్న తరుణంలో దేశవ్యాప్తంగా అతికొద్ది విశ్వవిద్యాలయాల్లో నిర్వహిస్తున్న ఈ కోర్సును ఏయూలో అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు



నిర్ణయించారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే ఈ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఖతర్ నుంచి తెలుగు పాస్టర్ల విడుదల

## మత ప్రచారం అభియోగంపై 2 నెలలు పోలీసుల అదుపులో..



జూలై 22 (సందేశం టైమ్స్):ఖతర్ దేశంలో చట్ట నిబంధనలకు విరుద్ధంగా మతప్రచారం చేస్తున్నారనే అభియోగంపై పోలీసులు అదుపులోకి తీసుకున్న 9 మంది ప్రవాస క్రైస్తవ పాస్టర్లకు ఊరట లభించింది. వీరిలో ముగ్గురు ఏపీకి చెందిన వారు కాగా, దేశం విడిచి వెళ్లకుండా వీరిపై ఉన్న నిషేధాన్ని తొలగించడంతో వీరంతా ఖతర్ నుంచి విడుదలై స్వస్థలాలకు చేరుకున్నారు. పశ్చిమ గోదావరి, విజయనగరం, కృష్ణా జిల్లాలకు చెందిన ఈ ముగ్గురూ క్రైస్తవ ప్రముఖులే. వీరిలో ఇద్దరు ఒక చర్చి వార్షికోత్సవ సభకు, మరొకరు వ్యక్తిగత పనిపై ఖతర్‌కు వచ్చి, ఒక చర్చికి వెళ్తుండగా పోలీసులు ఏప్రిల్ 27న అరెస్ట్ చేశారు. అనంతరం, జూలై 4న విడుదల చేశారు. కానీ దేశం విడిచి వెళ్లకుండా నిషేధం విధించారు. ఖతర్‌లోని సామాజిక సేవకుడు, కడప జిల్లా ప్రముఖుడైన మనీష్ రెడ్డి అరుణ్ వీరి కేసును భారతీయ ఎంబసీ సాయంతో పరిష్కరించారు. విడుదల చేసినందుకు భారతీయ ఎంబసీకి, మనీష్ రెడ్డికి తెలుగు పాస్టర్లు కృతజ్ఞతలు తెలిపారు.

# మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల వేతనం పెంపు

## 3 కేటగిరీలకు రూ.3 వేల చొప్పున పెంచుతూ ఉత్తర్వులు




అమరావతి జూలై 22 (సందేశం టైమ్స్):రాష్ట్రంలో మున్సిపల్ ఔట్ సోర్సింగ్ ఇంజనీరింగ్ కార్మికులకు రూ.3 వేల చొప్పున వేతనం పెంచుతూ మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కేటగిరి–1 కార్మికులకు ప్రస్తుతం రూ. 21,500 వేతనం అందుతుండగా వారికి రూ. 24,500లకు పెంచారు. అదే విధంగా కేటగిరి–2 కార్మికులకు రూ. 18,500ల నుంచి రూ. 21,500లకు, కేటగిరి–3 కార్మికులకు రూ. 15 వేల నుంచి రూ. 18,500కు పెంచుతూ ఆదేశాలిచ్చారు. అయితే, మున్సిపల్ కార్మికులకు రూ. 3 వేల వేతనం పెంచి ప్రభుత్వం తాత్కాలిక ఉపశమనం మాత్రమే కలిగించిందని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రంగనాయకులు, సుబ్బరాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ ఇంజనీరింగ్ కార్మికులకు జీవో 36 ప్రకారం గ్రేడ్ల వారీగా రూ. 21 వేలు, రూ. 24,500లు ఇవ్వాల్సి ఉంటే అందుకు భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 3 వేలు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసిందని అభ్యంతరం వ్యక్తం చేశారు.

# అంగన్వాడీలకు ఇబ్బందికర యాప్‌లను తొలగించాలి

బద్వేలు, జూలై 22 (సందేశం టైమ్స్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రకరకాల యాప్‌లు ప్రవేశపెడుతూ అంగన్వాడీలను తీవ్ర మనస్థాపానికి గురిచేస్తున్నారని తక్షణమే వాటిని ఉపసంహరించాలని సీఐటీయూ నేతలు డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో బద్వేలు సీడీపీవో శ్రీదేవికి వారొక వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వాలు గంటకో యాప్‌ను ప్రవేశపెట్టి అంగన్వాడీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టడం తగదన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ నాయకుడు నాగేంద్రబాబు, కో



కన్వీర్ కొండయ్య, యూనియన ప్రాజెక్టు గౌరవాధ్యక్షులు రాలు జయప్రద, లక్ష్మీనరసమ్మ, సుబాషిణి, సుజాత, అమ్మణ్ణి తదితరులు పాల్గొన్నారు.

# గడ్డి మందు తిని ఏడు మేకలు మృతి

## 150 మేకలు, గొర్రెలకు అస్వస్థత



మక్కువ రూరల్,జూలై 22 (సందేశం టైమ్స్): మక్కువ మండలంలోని డి.శిర్లాం సమీపంలోని పొలాల్లో గడ్డి మందు తిని 7 మేకలు మృతి చెందాయి. మరో 150 మేకలు, గొర్రెలు అస్వస్థతకు గురయ్యాయి. గ్రామంలోని కాపారులు ఎప్పటి మాదిరిగానే 200 మేకలు, గొర్రెలను ఉదయం మేత కోసం డి.శిర్లాం, గోపాలపురం గ్రామాల మధ్యలో ఆయిల్‌పామ్ తోటలో విడిచిపెట్టారు. అప్పటికే ఆ తోటల్లో కలుపు మొక్కలు, గడ్డిని తొలగించేందుకు గడ్డిమందును సంబంధిత రైతులు చల్లారు. ఆ విషయాన్ని గొర్రెల కాపరులు గమనించలేదు. దాం తో ఆక్కడే మేస్తున్న మేకలు, గొర్రెలు అస్వస్థతకు గురై కిందపడిపోయా యి. దీంతో భయాందోళన చెందిన కాపరులు గ్రామస్థులుకు విషయం తెలిపారు. వారు చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. అప్పటికే 7 మేక లు, గొర్రెలు మృతి చెందాయి. 150 జీవులు అస్వస్థతకు గురయ్యాయి. విషయం తెలుసుకున్న పశువైద్య సిబ్బంది మేకలు, గొర్రెలకు ప్రా?థమిక చికిత్స చేసి ప్రాణాపాయం నుంచి తప్పించారు.

# చికిత్స పొందుతూ హెడ్ కానిస్టేబుల్ మృతి



డెంకాడ, జూలై 22 (సందేశం టైమ్స్):కారు ఢీకొన్న ఘటనలో గాయాలపాలైన ఐదో బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్ కోరాడ రామునాయుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. గత నెల 23న చింతలవలస 5వ బెటాలియన్ మెయిన్ గేటు ఎదురుగా 26వ జాతీ య రహదారిపై రామునాయుడు నడుచుకుంటూ వెళ్తుండగా కారు ఢీకొంది. దీంతో ఆయన తీవ్ర గాయాలపాలయ్యారు. వెంటనే స్థానికులు విజయనగరం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం విశాఖ పట్టణం ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. అప్పటి నుంచి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. ఈయన భార్య సూర్యకాంతం మోపాడ పీహెచ్‌సీలో స్టాఫ్‌నర్సుగా విధులు నిర్వహిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు. మృతదేహాన్ని విశాఖ నుంచి విజయనగరం మహారాజ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. స్వగ్రామం పద్మనాభం మండలం, కోరాడలో దహన సంస్కారాలు నిర్వహించనున్నారు. రామునాయుడు పోలీసు అసోసియే షన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కూడా ఉ న్నారు.

# ట్రాక్టర్ బోల్తా పడి రైతు మృతి



వేపాడజూలై 22 (సందేశం టైమ్స్): కొండగంగుబూడి గ్రామ శివారు ఎస్.కోట సీతా రాంపురం గ్రామానికి చెందిన రైతు పరవాడ పరమేశ్వర రావు(45) దమ్ము పడుతుండగా ట్రాక్టర్ బోల్తాపడి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. పరవాడ పరమేశ్వరరావు అనే రైతు సాయంత్రం తన సొంత పొలంలో ట్రాక్టర్‌తో దమ్ము పడుతుండగా ట్రాక్టర్ బోల్తాప డింది. దీనిని గమనించిన స్థానికులు వెళ్లి చూసేసరికి.. ట్రాక్టర్ కిందపడి పరమేశ్వరరావు మృతి చెంది ఉన్నాడు. వెంటనే వారు కుటుంబ సభ్యుల కు సమాచారం అందించారు. మృతుడికి భార్య వెంకటలక్ష్మి, తల్లి అచ్చి య్యమ్మ, ఇద్దరు కుమార్తెలు హైమావతి, లీలావతిలు ఉన్నారు. చిన్న కు మార్తె లీలావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వల్లంపూడి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబ పెద్దని కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.

# ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించండి



విజయనగరం రూరల్ జూలై 22 (సందేశం టైమ్స్): ఏడా ది కాలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాలను ప్రజలకు వివరించాలని విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సుప రిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సాయంత్రం నగరంలోని 10, 11 డివిజన్ల పరిధిలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. రెండు డివిజన్ల పరిధిలో పలు ఇళ్లకు వెళ్లి ఏడాది పాలనలో ప్రస్తుత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. రాను న్న నాలుగేళ్లలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగ్గురి అరెస్టు

## వివరాలు వెల్లడిస్తున్న ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్

## నకిలీ పాస్ పుస్తకాలు, నకిలీ టైటిల్ డీడ్‌లు స్వాధీనం



కోవెలకుంట్ల,జూలై 22 (సందేశం టైమ్స్):నకిలీ పట్టాదారు పాస్ పుస్తకాల కుంభకోణం కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 12 నకిలీ పాస్‌బుక్‌లు, ఐదు నకిలీ టైటిల్‌డీడ్‌లు స్వాధీనం చేసుకున్నట్లు ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ తెలిపారు. కోవెలకుంట్లలోని సర్కిల్ కార్యాలయంలో సీఐ హనుమంతనాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ వివరాలు వెల్లడిం టచారు. 2023లో సంజామల తహసీల్దారు జీవీ మల్లికార్జున రావు ఫిర్యాదు మేరకు సంజామల పోలీసు స్టేషన్‌లో అప్పట్లో కేసు నమోదయింది. సంజామల తహసీల్దారు కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటరుగా పనిచేస్తన్న బషీర్ అహ్మద్, సంజామలకు చెందిన సాయ బోయిన ఉపేంద్ర కలిసి పేరుసోముల, గిద్దలూరు, ఆర్.లింగందిన్నె, ముదిగేడు తదితర గ్రామాల్లో లేని భూములను ఉన్నట్లుగా చూపుతూ కొత్త సర్వేనంబర్లు సృష్టించి సుమారు 55 మందికి నకిలీ పాస్ పుస్తకాలు ఇచ్చి ఆన్‌లైన్‌లో కూడా ఎక్కించారు. ఒక్కొక్కరికి ఐదు ఎకరాల చొప్పున పాస్‌బుక్కులు ఇచ్చేందుకు ఒక్కొక్కరి నుంచి రూ.30 వేలు తీకున్నారు. వీరిలో 49 మంది వేర్వేరు బ్యాంకుల్లో సుమారు రూ.80 లక్షల వరకు రుణం తీసుకున్నారు. ఉపేంద్ర, బషీర్ అహ్మద్ వారికి తెలిసిన సంజా మలకు చెందిన ఇబూరి ప్రసాద్, గడివేములకు చెందిన దూదేకుల మహ్మద్ రఫీ, దూదేకుల పెద్ద జమాల్‌బాషా, కర్నూలుకు చెందిన అబ్దుల్ సత్తార్, కంపమల్లకు చెందిన వరప్రసాద్ కలిసి అమా యకులను ఎంపిక చేసుకున్నారు. వారికి నిజం చెప్పకుండా లేని భూమిని ఉన్నట్లుగా చెప్పి నకిలీ పాస్‌బుక్కులు ఇవ్వడంతో పాటు 2018లో అప్పటి తహసీల్దార్ ఎలిజబెత్ ఆన్‌లైన్‌కు అప్రూవల్ చేశారు. 06 సర్వే నెంబరు సృష్టించి 321.83 ఎకరాలు లేని భూమి ఉన్నట్లుగా చూపించి 67 మందికి ఆన్‌లైన్ ఎక్కించి 55 మందికి పాస్‌బుక్కులు ఇచ్చారు. ఈ పాస్‌బుక్‌లు తీసుకున్న వారందరూ సంజామల, కోవెల కుంట్ల, గడివేముల, నందికొట్కూరు, కర్నూలు జిల్లాకు చెందిన వారిగా తెలిసింది. బ్యాంకుల్లో నకిలీ పాసు పుస్తకాలు పెట్టి రుణాలు తీసుకున్న వారు తిరిగి రుణాన్ని చెల్లించాలని, లేకపోతే వారిపై చర్యలు తీసుకుం టామని డీఎస్పీ తెలిపారు. సంజామల గ్రామానికి చెందిన సాయ బోయిన ఉపేంద్ర, ఇపూరి వరప్రసాద్, దూదేకుల మహ్మద్‌రఫీ ని విచారించినట్లు తెలిపారు. సంజామల ఎస్ఐ రమణయ్య ఉన్నారు.

# హెూరాహెూరీగా క్రికెట్ టోర్నీ



జూలై 22 (సందేశం టైమ్స్):కడప ఏసిఏ సౌత్ జోన్ అండర్‌- 16 మల్టీ డే క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా వై.ఎస్. రాజారెడ్డి ఏసిఏ స్టేడియంలో ప్రారంభమైన చిత్తూరు, అనంతపురం మ్యాచ్ హెూరాహెూరీగా సాగుతోంది. టాస్‌గెలిచి బ్యాటింగ్ ప్రారంభించిన అనంతపురం జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 38.2 ఓవర్లలో 128 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని ఆదినారాయణ రెడ్డి 44, సాత్విక్ 38 పరుగులు చేశారు. చిత్తూరు జట్టులోని దినేష్ అద్భుతంగా బౌలింగ్ ప్రదర్శించి ఆరు వికెట్లు తీసుకున్నాడు. తేజస్ రెండు, నిహాల్ మాలిక్ రెండు వికెట్లు తీసుకున్నారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన చిత్తూరు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 50.5 ఓవర్లలో 184 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని మహమ్మద్ షారిక్ అక్తర్ 81 పరుగులు చేశాడు. అనంతపురం జట్టులోని దేవాన్ష్ నాలుగు, కిరణ్ కుమార్ నాలుగు వికెట్లు తీసుకున్నారు. కెఒఆర్ఎం క్రికెట్ మైదానంలో ప్రారంభమైన కడప, నెల్లూరు మ్యాచ్ ఉత్కంఠగా సాగుతుంది. టాస్ గెలిచిన కడప జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ ప్రారంభించిన నెల్లూరు జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 29.3 ఓవర్లలో 78 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. కడప జట్టులోని కశ్యప్ రెడ్డి 5, గైబు 5 వికెట్లు తీసుకున్నారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన కడప జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 38.4 ఓవర్లలో 140 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని లోకేష్ 55 పరుగులు చేశాడు. నెల్లూరు జట్టులోని సుశాంత్ 3, చైతన్య 3 వికెట్లు తీసుకున్నారు.

# తాగునీటి సమస్య పరిష్కరించాలి



మద్దికెర,జూలై 22 (సందేశం టైమ్స్):తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఎం.అగ్రహారం గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. అధికారులు స్పందించకపోవడంతో ప్రజా సమస్యల పరిష్కారవేదిక సమావేశ భవనంలోకి దూసుకెళ్లారు. ఎంపీడీవో కొండయ్యతో వాగ్వావాదానికి దిగారు. తహసీల్దార్ గుండాల్ నాయక్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో కాలనీవాసులు ఆందోళన విరమించారు.

# ఆక్టోబర్ 6, 7 తేదీల్లో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభ

సత్తెనపల్లిజూలై 22 (సందేశం టైమ్స్): ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభను అక్టోబర్ 6, 7 తేదీల్లో సత్తెనపల్లిలో నిర్వహిస్తామని సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.బాలకృష్ణ ప్రకటించారు. సంఘం రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశం కె.శివదుర్గారావు అధ్యక్షతన సత్తెనపల్లిలో నిర్వహించగా పలు తీర్మానాలను ఆమోదించారు. వివరాలను బాలకృష్ణ వెల్లడించారు. చేనేత రంగాన్ని పరిరక్షిస్తామని, కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుదలకు చర్యలు చేపడతామని ఎన్నికలప్పుడు హామీ ఇచ్చిన కూటమి వాటిని విస్మరించిందన్నారు. ప్రతి చేనేత కార్మికుని కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అమలు చేయాలని, చేనేత సహకార సంఘాలకు ఇవ్వాల్సిన త్రిఫ్ట్‌ఫండ్ రూ.5 కోట్లను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. చేనేత సహకార సంఘాలకు రావాల్సిన యారన్ సబ్సిడీ, పావలా వడ్డీరిబేట్ మొత్తం రూ.156 కోట్లు వెంటనే విడుదల చేయాలని కోరారు. వచ్చేనెల ఏడో తేదీన జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేనేత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సభలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ ఎం.భాస్కరయ్య మాట్లాడుతూ ఆదరణ పథకానికి రూ.5 వేల కోట్లు కేటాయిస్తామని చెప్పి రూ.వెయ్యికోట్లే కేటాయించారని, ఇందులోనూ ఒక్క రూపాయి కూడా



ఖర్చు చేయలేదని విమర్శించారు. సామాజిక రక్షణ చట్టంలో కొన్ని వృత్తులకు రక్షణ కల్పిస్తానని చెప్పి 8 మంది మంత్రులతో ఒక కమిటీని ఏర్పాటు చేసినా ఆ కమిటీ ఇప్పటివరకు ఏ విధమైన చర్యలూ చేపట్టలేదన్నారు.

## వందేభారత్ రైళ్లకు
### అదనపు స్టాపేజీల గడువు పొడిగింపు



హైదరాబాద్ సిటీ:జూలై 22 (సందేశం టైమ్స్): సికింద్రాబాద్– విశాఖపట్నం మధ్య నడుస్తున్న వందేభారత్ రైళ్లకు అదనపు స్టాపేజీల సదుపాయాన్ని మరో ఆరునెలల పాటు పొడిగిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం మధ్య నడిచే 20707/20708 వందేభారత్ ఎక్స్‌ప్రెస రైళ్లకు ఫిబ్రవరిలో ప్రారంభించిన అదనపు స్టాపేజీ (ఏలూరు) సదుపాయం ఆగస్టులో ముగియనుందని సీపీఆర్‌వో శ్రీధర్ తెలిపారు. %దీంతో ఆగస్టు 25నుంచి ఏలూరులో, 20833/20834 వందేభారత్ ఎక్స్‌ప్రెస్?లకు ఆగస్టు 2నుంచి సామర్లకోటలో అదనపు స్టాపేజీలు మరో ఆరునెలల పాటు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు.

## కలుషితాహారం తిని
### 11 మంది బాలికలకు అస్వస్థత



నారాయణఖేడ్/నాగల్‌గిద్ద, జూలై 22 (సందేశం టైమ్స్): కలుషిత ఆహారం తిని 11 మంది బాలికలు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటన సంగారెడ్డిలోని నాగల్‌గిద్ద మండలం మోర్గి మోడల్ స్కూల్‌లో జరిగింది. హాస్టల్‌లో ఉంటున్న దాదాపు 68 మంది బాలికలు రాత్రి భోజనం చేశారు. అనంతరం వీరిలో కొంతమందికి కడుపునొప్పి వస్తుందంటూ.. వాంతులు చేసుకున్నారు. దీంతో రాత్రి 10 గంటల ప్రాంతంలో వారిని నారాయణఖేడ్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించడంతో ఉదయం వరకు కోలుకున్నారు. ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, ఆర్డీవో అశోకచక్రవర్తి ఆస్పత్రికి వెళ్లి విద్యార్థినులను పరామర్శించారు. వీరందరిని ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. కాగా, కేసీఆర్ గుర్తులను చెరిపి వేయాలనే కుట్రతోనే.. రేవంత్‌రెడ్డి గురుకులాల వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్స్‌లో పోస్టు చేశారు. 48 గంటల్లోనే వరుసగా మోర్గి, నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి, జగిత్యాల మండలం లక్ష్మీపూర్ గురుకులం, భద్రాది కొత్తగూడెం జిల్లా గురుకుల కళాశాలలో ఫుడ్ పాయిజన్ ఘటనలు చోటు చేసుకుంటున్నా.. ప్రభుత్వానికి కనిపించడం లేదా అంటూ మండిపడ్డారు.

## బైక్‌ను ఢీకొన్న కారు..
### డ్యాంలో పడ్డ యువకుడు



ధరూరు,జూలై 22 (సందేశం టైమ్స్):గద్వాల జిల్లాలోని ధరూరు మండలం రేవులపల్లి వద్దగల జూరాల ప్రాజెక్టుపై రాత్రి ఘోర ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనంపై వెళుతున్న యువకులపైకి కారు దూసుకురావడంతో ఇద్దరిలో ఓ యువకుడు ఎగిరి డ్యాంలో పడి గల్లంతయ్యాడు. మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. జిల్లాలోని మానవపాడు మండలం ఏ-బూడిదపాడు గ్రామానికి చెందిన మహేశ్ (25), సతీశ్, వీరేశ్‌తో పాటు తిమ్మాజిపల్లికి చెందిన జానకిరాములు స్నేహితులు. కావడంతో సరదాగా జూరాల జలాశయం చూసేందుకు రెండు బైక్‌ల మీద వచ్చారు. రాత్రి 7.30కు గ్రామానికి తిరుగు ప్రయాణమయ్యారు. ఓ బైక్‌ను జానకిరాముడు నడుపుతుండగా మహేశ్ వెనుక కూర్చున్నాడు. మరో ఇద్దరు స్నేహితులు వెనకాలే మరో బైక్‌పై వారిని అనుసరిస్తున్నారు.ఆ సమయంలో ప్రాజెక్టు 48వ గేటు వద్ద ఎదురుగా వస్తున్న కారు జానకిరాములు, మహేశ్ ప్రయాణిస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో మహేశ్ బైక్ పైనుంచి ఎగిరి డ్యాంలో పడిపోయాడు. జానకిరాములుకు తీవ్రగాయాలయ్యాయి. వెనుక వస్తున్న మరో ఇద్దరు యువకులు ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. వారు ధరూర్ పోలీసస్టేషన్‌కు వెళ్లి ఎస్సై కొండా శ్రీహరికి సమాచారమిచ్చారు. హుటాహుటిన ప్రాజెక్టు వద్దకు చేరుకున్న పోలీసులు గాయపడిన జానకిరాములును ఆస్పత్రికి తరలించారు. ఆదివారం రాత్రి వరకు మహేశ్ ఆచూకీ లభ్యంకాలేదు. సోమవారం ఉదయం డ్యాంలో గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు.

# నకిలీ మద్యం గుట్టురట్టు



### రూ.20 లక్షల విలువైన 840 లీటర్ల నకిలీ మద్యం స్వాధీనం
### సూర్యాపేట జిల్లాలో ఐదుగురిపై కేసు నమోదు.. ఇద్దరి అరెస్టు

హుజూర్‌నగర్ , మేళ్లచెర్వు, జూలై 22 (సందేశం టైమ్స్):సూర్యాపేట జిల్లాలో నకిలీ మద్యం తయారీ గుట్టురట్టయింది. సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు మండలం రామాపురం గ్రామంలోని ఓ షెడ్డులో కొందరు వ్యక్తులు నకిలీ మద్యాన్ని తయారు చేస్తున్నారనే సమాచారంతో ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడిలో రూ.20 లక్షల విలువైన 840 లీటర్ల నకిలీ మద్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మేళ్లచెర్వు మండలంలోని ఓ వైన్స్ దుకాణంలో గతంలో గుమస్తాగా పనిచేసిన రామాపురం గ్రామానికి చెందిన తోట శివశంకర్ ఈ వ్యవహారంలో కీలకంగా వ్యవహరిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. శివశంకర్ తన స్నేహితులైన రామాపురం గ్రామానికి చెందిన సూర్యప్రకాశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా దుర్గికి చెందిన శ్రీరాం మహేశ్‌తో కలిసి నకిలీ మద్యాన్ని తయారు చేస్తున్నాడు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో భారీ స్థాయిలో నకిలీ మద్యాన్ని తయారుచేసేందుకు ఈ ముఠా సన్నద్ధమైంది.రామాపురంలోని ఓ షెడ్డులో మద్యం తయారుచేస్తున్నారని స్థానికుల ద్వారా అందిన సమాచారం మేరకు.. హైదరాబాద్ ఎక్సైజ్ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ అధికారులు సంయుక్తంగా నకిలీ మద్యం తయారు చేస్తున్న షెడ్డుపై దాడి చేసి రూ.20 లక్షల విలువైన 840 లీటర్ల నకిలీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. నకిలీ మద్యాన్ని ఖాళీ సీసాల్లో నింపి మూతలు బిగించి నకిలీ లేబుల్స్ అతికించి విక్రయించే యత్నం చేస్తుండటాన్ని పోలీసులు గుర్తించారు. ప్రతి ఖాళీ విస్కీ సీసాలో 1/4 శాతం స్పిరిట్, 3/4 శాతం నీరు, ఇతరాలు కలిపి విస్కీలా తయారు చేస్తున్నారని, హైదరాబాద్‌లోని ఓ ఫార్మా కంపెనీ నుంచి స్పిరిట్‌ను కొనుగోలు చేసి నకిలీ మద్యం తయారు చేసి ఆంధ్రప్రదేశ్‌కు తరలించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని అధికారులు తెలిపారు. ఈ వ్యవహారంలో సూర్యప్రకాశ్, శ్రీరాం మహేశ్‌ను ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేయగా, శివశంకర్ పరారీలో ఉన్నాడు.

# నగల దుకాణానికి కన్నం

### సూర్యాపేటలో 18కిలోల బంగారు ఆభరణాలు, 40 తులాల బిస్కెట్లు చోరీ
### రూ.19.50లక్షల నగదు అపహరణ



సూర్యాపేట క్రైం, జూలై 22 (సందేశం టైమ్స్):సూర్యాపేట జిల్లా కేంద్రం ఎంజీ రోడ్ శ్రీసాయి సంతోషి నగల దుకాణలో భారీ చోరీ జరిగింది. దుకాణం వెనుక వైపు కన్నం వేసి లోపలికి ప్రవేశించిన దొంగలు 18 కిలోల బంగారు ఆభరణాలు, 40 తులాల బంగారు బిస్కెట్లు, రూ.19.50 లక్షల నగదు అపహరించారు. ఘటన జరిగిన విధానాన్ని బట్టి దుకాణం లోపల పరిస్థితులపై పూర్తిగా అవగాహన ఉన్నవారే దొంగతనానికి పాల్పడి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. యజమాని తెడ్ల కిశోర్, పోలీసుల వివరాల ప్రకారం.. నగల దుకాణాన్ని రాత్రి మూసివేశారు. ఆ సమయంలో షాపులోని బంగారు ఆభరణాలు, బంగారు బిస్కెట్లను దుకాణం వెనుకభాగంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గదిలోని బీరువాలో యజమాని భద్రపరిచారు. ఇంకొన్ని బంగారు, వెండి ఆభరణాలను దుకాణంలోని షోకేసుల్లో అలాగే ఉంచారు. షాపు తెరవలేదు. ఉదయం షాపు తెరిచిన యజమాని కిషోర్ బంగారు ఆభరణాలు భద్రపరిచిన గదిలోకి వెళ్లి అక్కడి పరిస్థితులను చూసి షాక్ అయ్యారు. గదికి ఏర్పాటుచేసిన ఇనుప షట్టర్, బంగారు ఆభరణాలు భద్రపరిచిన బీరువా గ్యాస్ కట్టర్‌తో కత్తిరించి ఉంది. బీరువాలో భద్రపరిచిన ఆభరణాలు, బంగారు బిస్కెట్లు, నగదు కనిపించలేదు. దుకాణం లోపలి భాగంలోని మరుగుదొడ్డి గోడకు రంధ్రం కనిపించింది. అంటే.. వెనుక భాగం నుంచి మరుగుదొడ్డిలోకి, అక్కడి నుంచి.. దుకాణం గదిలోకి దొంగలు ప్రవేశించారు. షట్టర్‌ను, బీరువాను కత్తిరించేందుకు దొంగలు తెచ్చిన రెండు గ్యాస్ సిలిండర్లు ఘటనాస్థలిలో లభ్యమయ్యాయి. ఈ చోరీ రాత్రి జరిగిందా? రాత్రి జరిగిందా? అనేది నిర్ధారణ కాలేదు. ఘటనా స్థలాన్ని ఎస్పీ కొత్తపల్లి నర్సింహ, డీఎస్పీ ప్రసన్నకుమార్ పరిశీలించారు. క్లూస్‌టీం, డాగ్ స్క్వాడ్‌ను పిలిపించి ఆధారాలు సేకరించారు. చోరీసొత్తును మూటగట్టుకొని.. వచ్చిన మార్గంలోనే పరారైన దొంగలు.. ఆ హడావుడిలో కొన్ని బంగారు ఆభరణాలు జారవిడిచారు. షాపు వెనుక వైపు మార్గంలో రెండు, మూడు తులాల బంగారు ఆభరణాలను పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.వెనుకవైపు గోడకు రంధ్రం చేసి, షాపులోకి ప్రవేశించిన దొంగలు.. నేరుగా ప్రత్యేక గదిలోకి వెళ్లి బీరువాను పగులగొట్టి నగలు, నగదు ఎత్తుకెళ్లారే తప్ప దుకాణం లోపలికి వెళ్లలేదు. అక్కడ షోకేసుల్లోని నగలు భద్రంగా ఉన్నాయి.

## ఆశ్రమానికి వచ్చి
### అనాథ పిల్లల ఆకలి తీర్చి




కోల్ సిటీ, జూలై 22 (సందేశం టైమ్స్):పుట్టిన రోజున బంధువులు, స్నేహితులను ఇంటికి పిలిచి కేక్‌లు కట్ చేసి విందులు, వినోదాలతో ఆడంబరంగా జరుపుకుంటారు చాలామంది. కానీ గోదావరి ఖనికి చెందిన సింగరేణి కార్మికుడు మాత్రం తన పుట్టిన రోజును అనాథ పిల్లల మధ్య జరుపుకున్నాడు. సోమవారం తన కుటుంబ సభ్యులతో కలిసి స్థానిక గాంధీనగర్‌లో గల ఎండీహెచ్‌డబ్ల్యూఎస్ బాలల సంరక్షణ కేంద్రానికి చేరుకుని వారి మధ్య జన్మదిన వేడుకను జరుపుకున్నాడు. కేక్ కట్ చేసి వారికి స్వీట్లు పంచిపెట్టాడు. అనంతరం ఒకరోజు పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టి ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకుడు పోచంపల్లి రాజయ్య పాల్గొన్నారు.

## అద్దంకి-నార్కట్‌పల్లి హైవేపై లారీని ఢీకొట్టిన బస్సు..

నల్లగొండ:జూలై 22 (సందేశం టైమ్స్):నల్లగొండ జిల్లాలోని అద్దంకి-నార్కట్‌పల్లి జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. ఉదయం ఎల్లారెడ్డిగూడెం వద్ద రెడీమిక్స్ లారీని ఓ డబుల్ డెక్కర్ బస్సు ఢీకొట్టింది. దీంతో బస్సు డ్రైవర్‌కు తీవ్రంగా గాయలయ్యాయి. ఈ ప్రమాదంలో పలువరు ప్రయాణికులకు స్వల్పంగా దెబ్బలు తగిలాయి. ఈ ఘటనతో పెద్దసంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రదానికి గురైన రెండు వాహనాలను పక్కకు తొలగించారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. డబుల్ డెక్కర్ బస్సు గుంటూరు నుంచి హైదరాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు.

## రామగుండం లయన్స్ క్లబ్‌లో
### గోరింటాకు వేడుక



కోల్ సిటీ, జూలై 22 (సందేశం టైమ్స్ ):నారీ లోకానికి ఆషాఢ మాసం అత్యంత ప్రియమైనది. ఈ మాసం చివరి వారం అతివలు గోరింటాకు వేడుకను సామూహికంగా కనుల పండువగా జరుపుకున్నారు. వైవిధ్య భరితమైన డిజైన్లతో చేతులను అలంకరించుకుని మురిసిపోయారు. రామగుండం లయన్స్ క్లబ్ భవన్‌లో మహిళలు గోరింటాకు వేడుకలను వైభవంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ పీపీ తానిపర్తి విజయలక్ష్మి మాట్లాడుతూ.. రంగుల ఆనందాలు వెదజల్లే ఈ గోరింటాకు ఆరోగ్యాన్ని సైతం పెంపొందిస్తుందన్నారు. గోరింటాకులో వేడిని తగ్గించే గుణంతో పాటు రోగ నిరోధక శక్తి పెంచి రక్త ప్రసరణ జరిగేలా చేస్తుందన్నారు.అలాగే శాస్త్రీయంగా గౌరీదేవికి ప్రీతి పాత్రమైన గోరింటాకును ఈ నెలలో ఒక్కసారైనా పెట్టుకోవడం సనాతన ధర్మంలో ఆచారంగా వస్తుందని తెలిపారు. అనంతరం మహిళలు మైదాకు చెట్టుకు భక్తి శ్రద్ధలతో గౌరీపూజ చేసి సహజ సిద్ధమైన గోరింటాలను అంతా కలిసి రోట్లో వేసి మెత్తగా నూరి పాటలు పాడుతూ మహిళలు ఒకరి చేతులకు మరొకరు పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పీఎస్ కళావతి, మనీషా అగర్వాల్, లయన్స్ పద్మ, జయప్రద, సమత, రంగమ్మ, పార్వతి, అన్నపూర్ణ, ప్రీతి పాల్గొన్నారు.



# క్రీడావార్తలు



## సెమీఫైనల్లో భారత్ చైనా

బటూమి (జార్జియా): మహిళల చెస్ వరల్డ్‌కప్‌లో ఇద్దరు భారత ప్లేయర్లు కోనేరు హంపి, దివ్య దేశ్‌ముఖ్ సెమీస్ చేరి సరికొత్త చరిత్ర సృష్టించారు. 2003 టోర్నీలో ద్రోణవల్లి హారిక క్వార్టర్స్ చేరడం అత్యుత్తమం కాగా.. ఇప్పుడు హంపి, దివ్య ఆ రికార్డును అధిగమించారు. హంపి ముందుగానే ఫైనల్‌-4 బెర్త్‌ను సొంతం చేసుకోగా.. సోమవారం జరిగిన టైబ్రేక్‌లో సహచర జీఎం హారికపై గెలిచిన దివ్య సెమీసకు దూసుకెళ్లింది. కాగా, క్వార్టర్ ఫైనల్స్‌లో దివ్య 3-1తో హారికపై నెగ్గింది. వీరిమధ్య తొలి రెండు గేమ్‌లు డ్రా కావడంతో 1-1తో సమంగా నిలిచారు. అయితే, టైబ్రేక్‌లో



రెండు గేమ్‌ల్లోనూ హారికకు దివ్య ఝలక్ ఇచ్చింది. మొత్తంగా ఇద్దరు భారత మాస్టర్లు, ఇద్దరు చైనా ప్లేయర్లు ఫైనల్‌-4కు చేరుకోవడం విశేషం. మంగళవారం జరిగే సెమీసలో జీఎం లీ టింగ్జీతో హంపి, జీఎం టాన్ జోంగ్‌యితో దివ్య తలపడనున్నారు.

## తుది జట్టులో డాసన్



మాంచెస్టర్: భారత్‌తో ఈనెల 23 నుంచి జరిగే నాలుగో టెస్టు కోసం ఇంగ్లండ్ తుది జట్టును ప్రకటించారు. చేతి వేలి గాయంతో జట్టుకు దూరమైన స్పిన్నర్ షోయబ్ బషీర్ స్థానంలో 35 ఏళ్ల లెఫ్టామ్ స్పిన్నర్ లియామ్ డాసన్‌కు చోటు కల్పించారు. లార్డ్స్ టెస్టులో ఆడిన ఇంగ్లండ్ జట్టులో ఇదొక్కటే మార్పు కావడం గమనార్హం. దీంతో డాసన్ ఎనిమిదేళ్ల తర్వాత టెస్టు ఆడబోతున్నాడు. కెరీర్‌లో తను మూడు టెస్టులు ఆడగా 2017లో చివరిసారి దక్షిణాఫ్రికాపై బరిలోకి దిగాడు. తుది జట్టు: స్టోక్స్ (కెప్టెన్), క్రాలే, డకెట్, రూట్, పోప్, బ్రూక్, స్మిత్, వోక్స్, డాసన్, కార్స్, ఆర్చర్.

## మెరుగైన ప్రదర్శనపైనే సాత్విక్ జోడీ దృష్టి



చాంగ్‌జౌ: వరల్డ్ చాంపియన్‌షిప్స్ నేపథ్యంలో.. భారత డబుల్స్ టాప్ జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ షెట్టి ఆత్మవిశ్వాసాన్ని కూడగట్టుకోవాలనుకొంటోంది. మంగళవారం నుంచి జరిగే చైనా ఓపెన్‌లో మెరుగైన ప్రదర్శనే లక్ష్యంగా బరిలోకి దిగనుంది. పారిస్‌లో వచ్చే నెల 25 నుంచి జరిగే వరల్డ్ చాంపియన్‌షిప ముందు ఇదే మేజర్ ఈవెంట్. ఈ సీజన్‌లో సాత్విక్ జోడీ మూడు టోర్నీల్లో సెమీసకు చేరుకొంది. అయితే, సాత్విక్ అనారోగ్యం ఆందోళన కలిగిస్తుండగా.. చిరాగ్ కూడా వెన్నునొప్పితో బాధపడుతున్నాడు. సింగిల్స్‌లో లక్ష్య సేన్, హెచ్‌ఎస ప్రణయ్, పీవీ సింధు, ఉన్నతి హుడా బరిలో నిలవనున్నారు. డబుల్స్‌లో కవిప్రియ-సిమ్రన్, రుతుపర్ణ-శ్వేతపర్ణ, అమృత-సోనాలి, రుత్విక శివాని-రోహన్ కపూర్ జంటలు ఆడనున్నాయి.

## ఎవరిదో సిరీస్



చెస్టర్ లీ స్ట్రీట్: మూడు వన్డేల సిరీస్‌లో 1-1తో సమంగా ఉన్న భారత్-ఇంగ్లండ్ మహిళల జట్ల మధ్య నేడు (మంగళవారం) చివరి వన్డే జరుగనుంది. తొలి వన్డేలో బ్యాటర్లు విశేషంగా రాణించడంతో మ్యాచ్ నెగ్గిన భారత్.. వర్షాభావ రెండో మ్యాచ్‌లో మాత్రం బ్యాటెత్తేశారు. కేవలం మంధాన, దీప్తి శర్మ మాత్రమే ఆకట్టుకోగలిగారు. ముఖ్యంగా స్పిన్నర్లను ఎదుర్కోవడంలో తడబడ్డారు. నేటి కీలక మ్యాచ్‌లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్, జెమీమా, ఓపెనర్ ప్రతీక, రిచా ఘోష్ తమ స్థాయికి తగ్గట్టు ఆడితే భారీ స్కోరుకు అవకాశం ఉంటుంది. అటు బౌలర్లు కూడా నిరాశపర్చడంతో లార్డ్స్‌లో సిరీస్ పట్టేయాలనుకున్న అమ్మాయిలకు నిరాశే ఎదురైంది. ఇక సిరీస్‌లో కచ్చితంగా గెలవాల్సిన రెండో మ్యాచ్‌లో సివర్ సేన అదరగొట్టింది. అన్ని విభాగాల్లోనూ సంపూర్ణ ఆధిపత్యం చూపింది. ఈ మూడో వన్డేలోనూ ఎలాంటి అలక్ష్యం లేకుండా చెలరేగి సిరీస్‌ను పట్టేయాలని భావిస్తోంది.

## నాలుగో టెస్ట్‌లో ఇంగ్లండ్‌కు బలమైన రీ-ఎంట్రీ.. ఇండియాకు కష్టమేనా..

భారత్, ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ గురించి కీలక అప్?డేట్ వచ్చేసింది. నాలుగో టెస్ట్ మ్యాచ్ మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ వేదికగా జులై 23 నుంచి ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ కోసం ఇంగ్లండ్ తమ జట్టులో ఒక మార్పును ప్రకటించింది. గాయం కారణంగా షోయబ్ బషీర్ ఈ సిరీస్‌కు దూరమవడంతో, హాంప్‌షైర్ స్పిన్నర్ లియామ్ డాసన్ జట్టులోకి రీఎంట్రీ ఇచ్చాడు.యామ్ డాసన్ చివరిసారిగా 2017 జులైలో సౌతాఫ్రికాతో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో ఆడాడు. ఇప్పుడు, దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత, అతను మళ్లీ టెస్ట్ జట్టులో అడుగుపెడుతున్నాడు. ఇంగ్లండ్ ఆటగాళ్లలో టెస్ట్ మ్యాచ్‌ల మధ్య అత్యధిక గ్యాప్ ఉన్న ఆటగాళ్ల జాబితాలో డాసన్ నాలుగో స్థానంలో నిలిచాడు. అతని ముందు గారెత్ బ్యాటీ (11 సంవత్సరాలు, 137 రోజులు), మార్టిన్ బిక్‌నెల్ (10 సంవత్సరాలు, 12 రోజులు), డెరెక్ షాకిల్టన్ (11 సంవత్సరాలు, 225 రోజులు) ఉన్నారు. ఈ రీఎంట్రీ డాసన్‌కు ఒక అద్భుత అవకాశమని చెప్పవచ్చు. అతను తన స్పిన్ బౌలింగ్‌తో జట్టుకు బలం చేకూర్చేందుకు సిద్ధంగా ఉన్నాడు.యువ స్పిన్నర్ షోయబ్ బషీర్ మూడో టెస్ట్ మ్యాచ్‌లో గాయపడ్డాడు. లార్డ్స్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో, రవీంద్ర జడేజా బ్యాటింగ్‌లో ఒక ఫోర్స్‌ఫుల్ డ్రైవ్‌ను బషీర్ ఎడమ చేతితో (నాన్-బౌలింగ్ హ్యాండ్) అడ్డుకునే ప్రయత్నంలో గాయపడ్డాడు. ఆ తర్వాత, అతను రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేసినప్పటికీ, బౌలింగ్‌లో కూడా మహ్మద్ సిరాజ్ వికెట్ తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. అయినప్పటికీ,



గాయం తీవ్రత కారణంగా అతను మిగిలిన సిరీస్‌కు దూరమయ్యాడు.ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ బౌలింగ్ లైనప్‌లో జోఫ్రా ఆర్చర్, క్రిస్ వోక్స్, బ్రైడన్ కార్స్, లియామ్ డాసన్, కెప్టెన్ బెన్ స్టోక్స్ ఉ న్నారు. గస్ అట్కిన్సన్‌కు ఈ మ్యాచ్‌లో చోటు దక్కలేదు. డాసన్ స్పిన్ బౌలింగ్‌తో భారత బ్యాట్స్‌మెన్లను కట్టడి చేయడంలో కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది.ప్రస్తుతం ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇంగ్లండ్ 2-1తో ఆధిక్యంలో ఉంది. మూడో టెస్ట్‌లో 22 పరుగుల తేడాతో భారత్‌ను ఓడించిన ఇంగ్లండ్, ఈ మ్యాచ్‌లో విజయం సాధించి సిరీస్‌ను కైవసం చేసుకోవాలని భావిస్తోంది. మరోవైపు, భారత్ ఈ మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌ను 2-2తో సమం చేయాలని చూస్తోంది. ఓల్డ్ ట్రాఫోర్డ్ వేదికగా జరిగే ఈ మ్యాచ్ రెండు జట్లకూ కీలకం కానుంది.





చెమ్స్‌ఫోర్డ్: ఏకాంశ్ సింగ్ (117) శతకంతో రాణించడంతో.. భారత అండర్-19తో రెండో అనధికార టెస్ట్‌లో ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 309 పరుగులకు ఆలౌటైంది. ఆటకు రెండో రోజైన సోమవారం ఓవర్‌నైట్ స్కోరు 229/7కు ఇంగ్లండ్ మరో 80 పరుగులు జోడించి మిగతా మూడు వికెట్లు చేజార్చుకొంది. నిన్నటి బ్యాటర్ ఏకాంశ్ వంద మార్క్ దాటాడు. నమన్ పుష్పక్ నాలుగు వికెట్లు పడగొట్టాడు. అనంతరం వర్షం కారణంగా ఆట నిలిచే సమయానికి భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 51/1 స్కోరు చేసింది. కెప్టెన్ ఆయుష్ మహాత్రే (24), విహాన్ మల్హోత్రా (6) క్రీజులో ఉన్నారు. ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ (20)ను గ్రీన్ పెవిలియన్ చేర్చాడు. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ స్కోరుకు భారత్ 258 పరుగుల దూరంలో ఉంది.మాంచెస్టర్: ఇంగ్లండ్‌తో జరిగే కీలకమైన నాలుగో టెస్టుకు భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా అందుబాటులో ఉంటాడా? లేదా? అనేది తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే సిరీస్‌లో 1-2తో వెనుకబడిన దశలో టీమిండియాకు

## బుమ్రా బరిలోకి

మాంచెస్టర్ టెస్టు చావోరేవో లాంటిది. ఇందులో గెలిస్తేనే సిరీస్ ఆశలు సజీవంగా ఉంటాయి. అలాంటి ముఖ్యమైన టెస్టుకు పనిఒత్తిడిలో భాగంగా బుమ్రాకు విశ్రాంతినివ్వడం సరికాదని విశ్లేషకులు సూచిస్తున్నారు. అయితే ఈ సస్పెన్స్‌కు పేసర్ మహ్మద్ సిరాజ్ తెర దించాడు. ఈనెల 23 నుంచి ఇక్కడి ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో జరిగే టెస్టులో బుమ్రా బరిలోకి దిగుతాడని తేల్చాడు. 'నాకు తెలిసినంత వరకు నాలుగో టెస్టులో బుమ్రా ఆడతాడు. గాయాల కారణంగా రోజురోజుకూ మా కాంబినేషన్ మారుతూ వస్తోంది. గాయంతో బాధపడుతున్న ఆకాశ్ దీప్ ఫిజియో పర్యవేక్షణలో ఉన్నాడు. సోమవారం ఉదయం తను బౌలింగ్ కూడా చేశాడు. కానీ అతడి ప్రాతినిధ్యంపై ఫిజియో నుంచి ప్రతిస్పందన రావాల్సి ఉంది. ఇక ఇంగ్లండ్ ఆటతీరును బట్టి మా బౌలింగ్ వ్యూహాలను మార్చుకుంటాం' అని సిరాజ్ తెలిపాడు. ఇక బుమ్రా రాకతో జట్టు బౌలింగ్ విభాగం బలంగా మారనుంది. తాజా సిరీస్‌లో తను తొలి, మూడో టెస్టు ఆడి బర్మింగ్‌హామ్‌లో జరిగిన రెండో మ్యాచ్‌కు విశ్రాంతి తీసుకున్నాడు. అలాగే చివరి టెస్టుకు అందుబాటులో ఉంచాలని ముందుగా భావించారు. కానీ మారిన పరిస్థితుల నేపథ్యంలో నాలుగో టెస్టులోనే తనను ఆడించాల్సిన అవసరం ఏర్పడింది.

## అన్షుల్‌కు పిలుపు

మాంచెస్టర్: సిరీస్ లో సజీవంగా ఉండేందుకు నాలుగో టెస్టులో విజయంపై దృష్టి సారించిన టీమిండియాకు ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. స్టార్ పేసర్ బుమ్రాకు విశ్రాంతినిచ్చి అతడి స్థానంలో యువ లెఫ్టామ్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌కు అవకాశం ఇస్తారని అంతా భావించారు. కానీ రెండు రోజుల క్రితం గాయం కావడంతో మాంచెస్టర్ టెస్టుకు అర్ష్‌దీప్ అందుబాటులో ఉండడం లేదు. ప్రాక్టీస్ సమయంలో బంతిని ఆపుతుండగా అర్ష్‌దీప్ ఎడమ చేతికి గాయమైంది. అలాగే మరో పేసర్ ఆకాశ్ దీప్‌నకు గజ్జల్లో గాయం కావడంతో అతను కూడా నాలుగో టెస్టుకు దూరం కానున్నాడు. లార్డ్స్ టెస్టు నాలుగో రోజు ఆటలో అతను చికిత్స కోసం మైదానం కూడా వీడాడు. అటు బెకెన్‌హామ్‌లో జరిగిన జట్టు ప్రాక్టీస్ సెషన్‌లోనూ ఆకాశ్ బౌలింగ్ చేయలేదు. ప్రస్తుతం ఇద్దరూ జట్టుతో పాటే మాంచెస్టర్‌కు వెళ్లినా వీరి గాయం తీవ్రతపై సోమవారం స్పష్టత వచ్చే అవకాశం ఉంది.అన్షుల్ జట్టులోకి..: ఇద్దరు పేసర్లు గాయపడడంతో ముందు జాగ్రత్తగా హరియాణాకు చెందిన 24 ఏళ్ల పేసర్ అన్షుల్ కాంబోజ్‌ను బ్యాకప్ కోసం ఇంగ్లండ్‌కు రప్పించనున్నారు. తాజా సిరీసకు ముందు అన్షుల్ భారత్ 'ఎ' తరఫున ఇంగ్లండ్ 'ఎ'తో రెండు అనధికార టెస్టులు ఆడాడు. అన్షుల్ రెండో మ్యాచ్‌లో నాలుగు వికెట్లతో ఆకట్టుకోవడంతో పాటు బ్యాటింగ్‌లోనూ తనుష్ కోటియన్‌తో కలిసి అజేయంగా 149 పరుగుల





భాగస్వామ్యాన్ని అందించాడు. దీంతో భారత్ 'ఎ' జట్టు ఓటమి నుంచి తప్పించుకొని మ్యాచ్‌ను డ్రా చేయగలిగింది.నాలుగో టెస్టులో మూడో పేసర్‌గా అన్షుల్‌తో అరంగేట్రం చేయిస్తారా? అనేది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే ప్రసిద్ధ్ క్రిష్ణకు తొలి రెండు టెస్టుల్లో అవకాశం ఇచ్చినా ప్రభావం చూపలేకపోయాడు. ఆల్‌రౌండర్ శార్దూల్ సైతం నిరాశపర్చాడు. దీంతో దేశవాళీల్లో ఫామ్ కనబర్చిన అన్షుల్‌కు చాన్స్ ఇస్తే తప్పేమిటని విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. అన్షుల్ తన చివరి 11 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌ల్లో 55 వికెట్లు తీయగా, గత రంజీ సీజన్‌లో ఆడిన ఆరు మ్యాచ్‌ల్లోనే 34 వికెట్లు పడగొట్టాడు. పైగా ఇంగ్లండ్ 'ఎ'తో ఇక్కడ ఆడిన అనుభవం కూడా అతనికి ఉంది. అందుకే బుమ్రా, సిరాజ్‌లకు అన్షుల్ చక్కటి సహకారం అందించగలడన్నది క్రికెట్ విశ్లేషకుల అభిప్రాయం.

# బిజినెస్

## ఐఎంఎఫ్ డిప్యూటీ ఎండీ గీతా గోపీనాథ్ పదవికి గుడ్ బాయ్..




అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గీతా గోపీనాథ్ ) తన పదవి గురించి కీలక ప్రకటన చేశారు. ఈ ఆగస్టు చివరిలో తన పదవిని వీడి, హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా తిరిగి చేరనున్నట్లు సోమవారం ప్రకటించారు. భారత సంతతికి చెందిన అమెరికన్ పౌరురాలైన గీతా, ఐఎంఎఫ్‌లో తన ప్రస్థానాన్ని 2019లో చీఫ్ ఎకనామిస్ట్‌గా ప్రారంభించారు. ఆ స్థానంలో మొదటి మహిళగా చరిత్ర సృష్టించిన ఆమె, 2022 జనవరిలో మొదటి డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందారు.గీతా గోపీనాథ్ ఐఎంఎఫ్‌లో చేరినప్పటి నుంచి సంస్థకు తన అసాధారణ నైపుణ్యంతో ఎన్నో విజయాలను అందించారు. కోవిడ్ మహమ్మారి, రష్యా–ఉక్రెయిన్ యుద్ధం వంటి ప్రపంచ ఆర్థిక సంక్షోభాల సమయంలో ఆమె నాయకత్వం ఐఎంఎఫ్‌కు దిశానిర్దేశం చేసింది. ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టలీనా జార్జివా, గీతాను అసాధారణ బౌద్ధిక నాయకురాలని కొనియాడారు. గీతా స్పష్టమైన ఆలోచనలతో, ఉన్నత ప్రమాణాలతో ఐఎంఎఫ్ విశ్లేషణలను నడిపించారు. సంక్లిష్టమైన ఆర్థిక పరిస్థితుల్లో ఆమె పనితీరు అద్భుతమని జార్జివా అన్నారు.

## మళ్లీ పెరిగిన గోల్డ్ ధరలు.. కానీ వెండి రేట్లు మాత్రం..




పసిడి ప్రియులకు మళ్లీ షాకింగ్ న్యూస్ వచ్చేసింది. ఇప్పటికే లక్షకుపైగా చేరుకున్న ధరలు ఇంకాస్త పెరిగాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, జులై 22, 2025న ఉదయం 6:20 గంటల సమయానికి 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.130 పెరిగి రూ.1,00,160కి చేరుకుంది. అదే సమయంలో, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.91,810కి చేరింది. ఈ ధరల పెరుగుదలకు కారణం అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్, డాలర్ విలువలో హెచ్చుతగ్గులు, ద్రవ్యోల్బణం వంటి పలు అంశాలు కీలక పాత్ర పోషించాయని నిపుణులు చెబుతున్నారు. మరోవైపు వెండి ధరలు స్థిరంగా ఉన్నాయి.

## జీసీసీల అడ్డా హైదరాబాద్



ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) కంపెనీలతో పాటు గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల (జీసీసీ)కూ హైదరాబాద్ కేంద్రంగా మారుతోంది. ప్రస్తుతం దేశంలో బెంగళూరు తర్వాత హైదరాబాద్‌లోనే ఎక్కువ జీసీసీలు కొలువుదీరాయి. దేశంలో ఉన్న దాదాపు 1,700 జీసీసీల్లో 29 శాతం (487) బెంగళూరులో ఉంటే, 273 జీసీసీలతో హైదరాబాద్ రెండో స్థానంలో ఉంది. అమెరికా కేంద్రంగా పనిచేసే రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ వెస్టియన్ ఒక నివేదికలో ఈ విషయం తెలిపింది. ఢిల్లీ–ఎన్‌సీఆర్ (272), ముంబై (207), పుణె (178), చెన్నై (162) వరుసగా తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. దేశవ్యాప్తంగా నగరాల్లో పెరుగుతున్న మౌలిక వసతులు, నిపుణులైన ఉద్యోగులు దొరకడం, ప్రభుత్వాల ప్రోత్సాహం, ఇతర దేశాలతో పోలిస్తే తక్కువ ఖర్చులు మన దేశంలో పెద్దఎత్తున జీసీసీల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నాయి.

## సంపన్నులు తమ ఆస్తులను ఎలా పెంచుకుంటారో తెలుసా.. సీఏ చెప్పిన ఈ సూత్రం తెలిస్తే..



ఇంటర్నెట్ డెస్క్: భారతీయ వ్యాపారస్థుల దృక్పథంలో మార్పు వస్తోందని ఓ చార్టర్డ్ అకౌంటెంట్ చెప్పుకొచ్చారు. సరైన సమయంలో రుణాలతో వ్యాపారాలను విస్తరించుకుని కోట్లకు పడగలెత్తుతున్నారని వివరించారు. క్రమ పద్ధతిలో రుణాల సేకరణ ద్వారా భారతీయ వ్యాపారులు కొత్త మార్కెట్‌లకు విస్తరిస్తున్నారని తెలిపారు. వ్యాపారంలో దూసుకుపోవడానికి, వెనకబడటానికి మధ్య ప్రధాన అంతరం ఇదేనని వివరించారు. రుణాల విషయంలో అవగాహన లేక అనేక మంది వ్యాపారులు వెనుకబడిపోతున్నారని అన్నారు %‘అధికశాతం వ్యాపారస్థులు తమ బిజినెస్‌ను విస్తరించలేకపోవడానికి ప్రధాన కారణం సొంత నిధులపై ఎక్కువగా ఆధారపడటమే. కానీ సంపన్నులు ఇలా చేయరు. తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకునేందుకు వారు రుణాలపై ఆధారపడతారు’ అని తెలిపారు. ఈ చిట్కాతో సంపన్నులు తమ యాజమాన్య హక్కులు కోల్పోకుండానే వ్యాపారాన్ని సులువుగా విస్తరిస్తున్నారని తెలిపారు. చిన్న, మధ్య శ్రేణి సంస్థల యాజమాన్యం మాత్రం లోన్స్ విషయంలో అతి జాగ్రత్త పాటించి చివరకు వ్యాపార విస్తరణలో వెనకబడుతున్నారని అన్నారు. ఆదాయం, వ్యాపారాభివృద్ధి ప్రణాళికలకు అనుగుణంగా రుణాలు తీసుకుని ముందడుగు వేస్తే ఎలాంటి ఒత్తిడి లేకుండానే వ్యాపారాన్ని సులువుగా విస్తరించుకోవచ్చని తెలిపారు.‘అప్పు అంటే ఇబ్బందుల్లో ఉన్నప్పుడు మాత్రమే ఎంచుకునే మార్గం కాదు. ప్రణాళికాబద్ధంగా తీసుకోవాల్సిన నిర్ణయం. ఒక లక్ష్యంతో తీసుకున్న రుణాలతో కొత్త ఆస్తులను సొంతం చేసుకోవచ్చు. ఆదాయం పెంచుకోవచ్చు. ఎంచుకున్న రంగాల్లో అగ్రగామిగా ఉండొచ్చు. నిధుల లేమి వ్యాపారాభివద్ధికి అడ్డంకి కాకూడదు’ అంటూ కీలక వ్యాపార సూత్రాన్ని వివరించే ప్రయత్నం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాపార వాణిజ్య సంస్థలకు అనేక మార్గాల్లో నిధులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అవగాహన లేమి, ఆలోచనల్లో మార్పు లేకపోవడమే వ్యాపారాభివృద్ధికి ప్రధాన అవరోధాలుగా మారాయని వివరించారు.

## గ్లాండ్ ఫార్మా రేసులో బ్రూక్‌ఫీల్డ్ ఈక్యూటీ




దేశీయ ఫార్మా రంగంలో మరో భారీ డీల్‌కు రంగం సిద్ధమవుతోంది. హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే గ్లాండ్ ఫార్మా యాజమాన్యం మళ్లీ చేతులు మారే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ కంపెనీ ఈక్విటీలో 51.8 శాతం వాటా ఉన్న చైనా కంపెనీ ఫోసన్ గ్రూప్ తన వాటాను అమ్మకానికి పెట్టినట్టు సమాచారం. ప్రైవేట్ ఈక్విటీ (పీఈ) సంస్థలు బ్రూక్‌ఫీల్డ్, ఈటీక్యూ ఈ వాటా కొనుగోలుకు ఆసక్తి చూపిస్తున్నట్టు తెలుస్తోంది. సీవీసీ క్యాపిటల్ పార్ట్‌నర్స్, వార్‌బర్గ్ పింకస్ అనే పీఈ సంస్థలు కూడా త్వరలో ఈ వాటా కొనుగోలుకు ముందుకు వస్తాయని భావిస్తున్నారు.గ్లాండ్ ఫార్మా షేరు సోమవారం బీఎసఈలో స్వల్పలాభంతో రూ.2,012.15 వద్ద క్లోజైంది. గత నెల రోజుల్లోనే కంపెనీ షేరు ధర 16 శాతం పెరిగింది. ఈ లెక్కన గ్లాండ్ ఫార్మా ఈక్విటీలో చైనా కంపెనీ ఫోసన్‌కు ఉన్న 51.8 శాతం వాటా విలువ దాదాపు రూ.30,000 కోట్ల వరకు ఉంటుంది. దీంతో పాటు మైనారిటీ వాటాదారుల నుంచి మరో 26 శాతం వాటాను ఓపెన్ ఆఫర్ ద్వారా కొనుగోలు చేయాలి. ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం చూస్తే ఇందుకు ఎంత లేదన్నా మరో రూ.25,800 కోట్ల వరకు ఖర్చవుతుంది. ఇంత భారీ మొత్తం పెట్టేందుకు ప్రైవేట్ ఈక్విటీ సంస్థలు వెనుకాడుతున్నట్లు సమాచారం. దీంతో ఈ అమ్మకం ఎంత వరకు ముందుకు కదులుతుందన్నది పెద్ద ప్రశ్నగా మిగిలింది.1978లో ఏర్పాటు: గ్లాండ్ ఫార్మాను 1978లో పీవీఎన్ రాజు ఏర్పాటు చేశారు. కాంట్రాక్టు పద్దతిలో ఇంజెక్టబుల్స్, కొత్త ఔషధాల అభివృద్ధి, తయారీ (సీడీఎంఓ)లో కంపెనీకి మంచి పట్టుంది. 2016లో చైనా కంపెనీ ఫోసన్ గ్రూప్..గ్లాండ్ ఫార్మా ఈక్విటీలో 86 శాతం వాటాను మరో పీఈ సంస్థ కేకేఆర్ నుంచి 126 కోట్ల డాలర్లకు కొనుగోలు చేసింది. గల్వాన్ సరిహద్దు ఘర్షణ తర్వాత కేంద్రం చైనా కంపెనీలపై పట్టు బిగిస్తోంది. అప్పటి నుంచి చైనా కంపెనీ ఓపెన్ మార్కెట్లో షేర్లు విక్రయించడం ద్వారా ప్రస్తుతం తన వాటాను 51.8 శాతానికి కుదించుకుంది. ఈ వాటాను కూడా ఏవైనా పీఈ సంస్థలకు

## త్వరలో రూ 6000 కోట్ల ఎన్‌సీడీల జారీ




న్యూఢిల్లీ: జీఎంఆర్ గ్రూప్ మరోసారి పెద్దఎత్తున నిధుల సమీకరణకు సిద్ధమవుతోంది. గ్రూప్ కంపెనీ జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ రుణ పత్రాల జారీ ద్వారా త్వరలో రూ.4,000 కోట్ల నుంచి రూ.6,000 కోట్ల సమీకరించబోతున్నట్టు సమాచారం. ఈ నిధులను కంపెనీకి ఉన్న రూ.5,700 కోట్ల అధిక వడ్డీ రుణాలు చెల్లించేందుకు ఉపయోగిస్తారని భావిస్తున్నారు. నాన్ కన్వర్టబుల్ డిబెంచర్ల (ఎన్‌సీడీ) రూపంలో జారీ చేసే ఈ రుణ పత్రాలను సాధారణ ప్రజానీకం, సంస్థాగత మదుపరులకు కాకుండా మ్యూచువల్ ఫండ్స్‌కు జారీ చేస్తారని సమాచారం.

## ఎంజీ ఎం9 ఎలక్ట్రిక్ కారు



జేఎసడబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా.. మార్కెట్లోకి ఎంజీ ఎం9 ఎలక్ట్రిక్ లిమోసిన్ కారును తీసుకువచ్చింది. ఈ కారు పరిచయ ధర రూ.69.90 లక్షలు (ఎక్స్‌షోరూమ్). కంపెనీ లగ్జరీ రిటైల్ విభాగం ఎంజీ సెలెక్ట్ ద్వారా ఈ కార్లను విక్రయించనుంది. రూ.లక్ష చెల్లించి ఈ కారును బుక్ చేసుకోవచ్చని ఎంజీ వెల్లడించింది. ఆగస్టు 10 నుంచి ఈ కారు డెలివరీలను ప్రారంభించనున్నట్లు తెలిపింది. 90కేడబ్ల్యూహెచ్ నికెల్ మాంగనీస్ కోబాల్ట్ (ఎన్ఎంసీ) బ్యాటరీతో కూడిన ఈ కారు ఒకసారి చార్జింగ్‌తో 548 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. 160 కేడబ్ల్యూ డీసీ ఫాస్ట్ చార్జర్‌తో ఈ బ్యాటరీ కేవలం గంటన్నరలోనే వంద శాతం చార్జింగ్ అవుతుంది.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006